ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -99 పేజీలు - 08 వెల - 06/- ఆదివారం 20 జులై 2025

# నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి

## తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు

**స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి**

**ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం**

**ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి**

**గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి**

**క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి**



తిరుపతి,**జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. మిగతా 2లో

# మిథున్ రెడ్డి అరెస్ట్...

## ఏపీ లిక్కర్ స్కాం కేసులో సంచలన పరిణామం



- సిట్ ఎదుట విచారణకు హాజరైన మిథున్ రెడ్డి
- దాదాపు 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు
- అనంతరం అరెస్ట్ చేసిన వైనం
- మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు కుటుంబ సభ్యులకు సమాచారం

అమరావతి,**జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**:
ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని సిట్ అధికారులు నేడు (జులై 19) అరెస్ట్ చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చాక, లిక్కర్ స్కాంపై దర్యాప్తు ఆరంభం కాగా, ఇవాళ మిథున్ రెడ్డి అరెస్ట్ తో ఈ కేసు కీలక మలుపు తిరిగినట్టయింది. ఈ స్కాం వెనుక పెద్ద తలకాయలు ఉన్నాయన్న దానికి మిథున్ రెడ్డి అరెస్ట్ నిదర్శనమని తెలుస్తోంది. ఎంపీ మిథున్ రెడ్డి ఏపీ లిక్కర్ స్కాంలో ఏ4గా ఉన్నారు. మిగతా 2లో

# టీటీడీలో నలుగురు అన్యమత ఉద్యోగుల సస్పెన్షన్



తిరుమల**జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**టీటీడీలో పనిచేస్తున్న మరో నలుగురు అన్యమత ఉద్యోగులను సస్పెండ్ చేశారు. క్వాలిటీ కంట్రోల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.ఎలిజర్, బర్డ్ ఆస్పత్రి స్టాఫ్ నర్సు ఎస్.రోసీ, గ్రేడ్-1 ఫార్మసిస్ట్ ప్రేమావతి, ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీలో పనిచేస్తున్న జి.అసుంతను సస్పెండ్ చేస్తున్నట్టు టీటీడీ శనివారం ప్రకటించింది. టీటీడీలో పనిచేస్తూ వీరు క్రైస్తవమతాన్ని అనుసరిస్తున్నారనే ఆధారాలను విజిలెన్స్ విభాగం సేకరించింది. వీటిని పరిశీలించిన అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు.



# కులగణన డేటాతో సంక్షేమం

**ఈ డేటా సామాజికంగా తెలంగాణ ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ రిపోర్టు**

**కులగణన అధ్యయన నివేదికపై సీఎం రేవంత్‌రెడ్డి.. ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నిపుణుల కమిటీ**

**క్యాబినెట్‌లో చర్చించి ఈ నెలాఖరులో విడుదల.. ఆయా రంగాల్లో ప్రాతినిధ్యంపై మంత్రులకు ప్రజెంటేషన్**

**నివేదికలో 242 కులాల వెనుకబాటుతనంపై ర్యాంకింగ్!**

హైదరాబాద్,**జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**కులగణన వివరాలను అధ్యయనం చేసి స్వతంత్ర నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్రంలో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఇది కేవలం గణాంక సమాచారం కాదని, సామాజికంగా తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య పరిస్థితిని తెలియజెప్పే మెగా హెల్త్ చెకప్ నివేదిక అని వ్యాఖ్యానించారు. తమ నాయకుడు రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణనను విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. రాష్ట్రంలోని బలహీన వర్గాల అభ్యున్నతికి ఈ నివేదిక ఉపయోగపడుతుందన్నారు. మిగతా 2లో

# 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతూ ముందుకు వెళుతున్నామన్న అమిత్ షా**

**మోదీ హయాంలో దేశ ఆర్థిక వ్యవస్థ నాలుగో స్థానానికి వచ్చిందన్న అమిత్ షా**

**2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా**



2లో

# హైకోర్టు సిజెగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

**రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ - సీఎం రేవంత్ హాజరు**



**హైదరాబాద్జులై 19 (రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ మిగతా 2లో

# ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు దారుణం

**మహిళా నేత రోజాపై ఇంత దారుణ వ్యాఖ్యలా -ఎక్స్ వేదికగా మాజీ సీఎం జగన్ చర్యలకు డిమాండ్**



2లో

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

**ఐసిఎఐ అత్యంత గౌరవనీయమైన సంస్థ**

**ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్**

**రానున్న మూడేళ్లలో ఎపిలో మోడల్ ఎడ్యుకేషన్ లక్ష్యం**

**అభివృద్ధిలో పోటీపడడమే మా కర్తవ్యం**

**రాజకీయ ఘర్షణలు మా అభిమతం కాదు**

**ఐసిఎఐ గుంటూరు చాప్టర్ సమావేశంలో మంత్రి లోకేశ్**



గుంటూరు,**జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా అన్నది భారతదేశ మేధోశక్తికి వెన్నెముక లాంటిదని.. ఐసిఎఐ స్థాపించి 76 సంవత్సరాలు నిండినా ఆ సంస్థ ఇప్పటికీ యవ్వనంగానే ఉందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్ అన్నారు. మిగతా 2లో

# నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి

(మొదటి పేజి తరువాయి)

అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు. వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి



సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఎపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఏని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్యాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

# కులగణన డేటాతో సంక్షేమం

(మొదటి పేజి తరువాయి)

ఆయా వర్గాల స్థితిగతుల విషయంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసాలకు కారణాలను కూడా అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఆయన నిపుణుల కమిటీని కోరారు. ప్రజల అవసరాలను గుర్తించి సరైన సూచనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కులగణన గణాంకాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ శనివారం 300 పేజీల నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శనరెడ్డి, సభ్యులు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో భేటీ అయ్యారు. తెలంగాణ కులగణన సర్వే చరిత్రాత్మకమని, ఇది దేశానికి మార్గదర్శి అవుతుందని కమిటీ కమిటీ అభిప్రాయపడింది. సర్వే శాస్త్రీయంగా, విశ్వసనీయంగా ఉందని పేర్కొంది. తమ అధ్యయన నివేదికలోని అంశాలను కమిటీ సీఎంకు వివరించింది. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో ఆయా వర్గాల ప్రాతినిధ్యాలు ఏ విధంగా ఉన్నాయన్న అంశంపై ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. కమిటీ నివేదికను ఈ నెల 25 లేదా 26 తేదీల్లో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించిన తర్వాత ప్రజల కోసం విడుదల చేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో కులగణన నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఏడాది వ్యవధిలో కార్యక్రమాన్ని పూర్తి చేసింది. వివరాలను అసెంబ్లీలో ఆమోదించిన తరువాత అందులోని గణాంకాల అధ్యయనం కోసం మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర్య నిపుణుల కమిటీని వేసింది. పలు దఫాలుగా సమావేశమైన కమిటీ సమాచార సేకరణ పద్ధతి సరిగానే ఉందని అభిప్రాయపడింది. ఈ గణాంకాలు ప్రభుత్వ విధానాల రూపకల్పనకు, ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగు పరుచుకొనేందుకు, బలహీన వర్గాల వర్గాల అభ్యున్నతికి మరింత మెరుగైన చర్యలు తీసుకొనేందుకు ఉపయోగించుకో వచ్చని సూచించింది. వెనుకబాటుతనంలో కులాలకు ర్యాంకింగ్ ఇచ్చినట్లు జూలై 2 నాటి సమావేశంలో కమిటీ తెలిపింది.

మొత్తం 242 కులాల వెనుకబాటుతనానికి సంబంధించి సమగ్ర వెనుకబాటుతనం సూచికను రూపొందించామని చెప్పింది. శనివారం కమిటీ నివేదికను అందజేసిన సమయంలో సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ, ఎస్టీ శాఖల ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, ఎ.శరత్ ఉన్నారు. నిపుణుల కమిటీలో కంచె ఐలయ్య, శాంతా సినా?, హిమాన్షు, సుఖ్‌దేవ్ థొరాట్, నిఖిల్ డే, భాంగ్య భుక్య, పురుషోత్తంరెడ్డి, జీన్ డ్రెజ్, థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, ఐఏయస్ అనుదీప్ దురిశెట్టి ఉన్నారు.

# ఆర్థికాభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి

(మొదటి పేజి తరువాయి)

ఈ సంస్థ భారతదేశంలో అతిపెద్ద సంస్థగా మాత్రమే కాదు, ప్రపంచంలోనే అతిపెద్ద అకౌంటింగ్ పవర్‌హౌస్‌గా ఉందన్నారు. గుంటూరు బండ్లమూడి గార్డెన్స్ లో ఐసిఎఐ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యాన స్ఫూర్తి పేరుతో నిర్వహించిన మెగా సిఏ విద్యార్థుల సమావేశానికి లోకేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... ఐసిఎఐ ప్రపంచంలోనే అత్యంత గౌరవనీయమైన, విశ్వసనీయ సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ప్రపంచంలో ఫోరెన్సిక్ అకౌంటింగ్ ప్రమాణాలతో పనిచేస్తున్న మొట్టమొదటి సంస్థ ఇదని.. ఐసిఎఐ ద్వారా 10లక్షలమందికి పైగా చార్టర్డ్ అకౌంటింగ్ విద్యను అభ్యసిస్తుండగా, ప్రతిఏటా 2లక్షలమంది పరీక్షలు రాస్తున్నారన్నారు. 4.07 లక్షల మంది సభ్యులు, 54 విదేశీ చాప్టర్లు కలిగిన అతిపెద్ద సంస్థ ఐసిఎఐ. వ్యాపారం ఎక్కడ ఉంటే భారత్ అక్కడ ఉంటుందని.. భారత్ ఎక్కడ ఉంటే అక్కడ ఐసిఎఐ ఉంటుందని లోకేష్ అన్నారు. తాను చార్టర్డ్ అకౌంటెంట్ కాకపోయినా స్టాన్‌ఫోర్డ్ ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా సిఏ ప్రాధాన్యత

తెలుసన్నారు. సౌత్ ఆసియా లోనే మొట్టమొదటి క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతిలో ఆవిష్కృతం కాబోతోంది. గతంలో జన్మభూమి, స్వయం సహాయక సంఘాలు, ఇ-గవర్నెన్స్, ఐటీ-హబ్‌లతో రాష్ట్ర చిత్రపటాన్ని మార్చేసిన చంద్రబాబునాయుడు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో ఎపి రూపురేఖలు మార్చబోతున్నారు. మేం మార్పుకోసం వేచిచూడకుండా ఇక్కడ నుంచే మార్పునకు శ్రీకారం చుడుతున్నాం. పెట్టుబడుల కోసం పొరుగు రాష్ట్రాలతో పోటీపడుతున్నాం. అభివృద్ధి కోసం పోటీపడ తామే తప్ప.... రాజకీయ ఘర్షణ మా అభిమతం కాదు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో ముందుకు వెళ్తున్నాం. కర్నూలులో డ్రోన్ సిటీ-, కడపలో స్టీల్ ఎ÷-లాంట్, విశాఖలో ఏ ఎన్ ఎస్ ఆర్, సత్వ జిసిసితో పాటు- ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంటు- రాబోతున్నాయి. నేను విజనరీ లీడర్ చంద్రబాబు గారినుంచి స్ఫూర్తి పొందాను. ఆయన 75ఏళ్ల వయసులో 25 ఏళ్ల యువకుడిలా




పనిచేస్తున్నారు. మాన్యుఫాక్చరింగ్, ఎనర్జీ, ఐటి, ఫార్మా... అన్ని రంగాల్లో ఏపీని నెం.1 గా నిలపాలన్నదే మా లక్ష్యం. రాబోయే మూడేళ్లలో ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ తెచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నా. యువత రాజకీయాల్లోకి రావాలి, తెలుగుదేశం పార్టీ యువత, విద్యావంతులను ప్రోత్సహిస్తుంది. మహిళా సాధికారిత ద్వారానే సమాజాభి వృద్ధి సాధ్యం. మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలి. 1992లో చంద్రబాబు గారు ప్రారంభించిన హెరిటేజ్ ను నా తల్లి భువనేశ్వరి, భార్య బ్రహ్మణి సమర్థవంతంగా నిర్మిస్తున్నారు. నేటి ప్రపంచంలో, ఐక్యూ మంచిది, ఈక్యూ మంచిది. కానీ టిక్యూ కూడా తప్పనిసరి. పదునుగా, నైతికంగా, తాజాగా ఉండండి. మీరే మా పెట్టుబడి. లక్ష్యసాధనపై దృష్టి కేంద్రీకరించి, ఆచరణాత్మకంగా, సానుకూలంగా ఉండండి. మీరు ఎంచుకున్న ప్రయాణం కష్టమైందే కానీ మీకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. సీనియర్లు, మెంటర్లు, మెరుగైన ఎకోసిస్టమ్ ద్వారా మెళుకువలు నేర్చుకోండి. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని నమ్ముతారు, మేము మిమ్మల్ని నమ్ముతాము. సిఏ ఉత్తీర్ణత సాధించడం కేవలం ఒక మైలురాయి కాదు, ఇది మీ జీవితానికి మణిహారం లాంటిది. నిద్రపోతున్న వారిని మేల్కొల్పండి, దేశాన్ని మేల్కొల్పండి అన్నది ఐసిఎఐ నినాదం. భారతదేశ ఆర్థికవ్యవస్థకు మీరే గుండెకాయ. సిఏలు పాలనా వ్యవస్థలోకి వస్తే అవినీతిని రూపుమాపడం సులభతరమవుతుంది. మనమంతా కలసి భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ప్రగతిపథం వైపు నడిపిద్దాం. భవిష్యత్తు మీది, లక్ష్యం మాది, ప్రభుత్వం మీతో ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పనలో సిఏలు భాగస్వాములు కావాలని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక కోర్సు కాదు, నిబద్ధత కూడుకున్న విద్య అన్నారు. మా కుటుంబ వ్యాపారాల్లో సిఏల కష్టాన్ని నేను ప్రత్యక్షంగా చూశాను. వ్యాపారాల్లో స్పష్టత లోపించినపుడు మేము సిఏ వైపే చూస్తాము. పాలనా వ్యవస్థలో బడ్జెట్ ఆమోదం ఉన్న ప్రతి ప్రభుత్వ ఫైల్‌కు ఆడిటర్ల ఆమోద ముద్ర అవసరం. వ్యవస్థపై నమ్మకం కోసం మేము చార్టర్డ్ అకౌంటెంట్‌పై ఆధారపడతాం. సీఏలు కేవలం సంఖ్యా విశ్లేషకులు మాత్రమే కాదు, వారు ఆర్థిక వృద్ధి చోదకులు. వారు వ్యాపారాలకు మూలధనాన్ని సేకరించడానికి, ఉద్యోగాలను సృష్టించడానికి సహాయం చేస్తారు. సేకరించిన ప్రతి రూపాయి, సృష్టించ బడిన ప్రతి ఉద్యోగం కథలో సీఏ పాత్ర ఉంటుంది. మా ప్రభుత్వం సీఏల ఇన్‌పుట్‌లకు విలువ ఇస్తుంది, పాలనా నిర్ణయాలలో మేము సీఏలను సంప్రదిస్తాము. మీరు బ్యాలెన్స్ షీట్‌లను మాత్రమే ధృవీకరించరు, రాష్ట్ర ఆర్థిక వెన్నెముకను తయారు చేస్తారు. న్యూ ఏజ్ సీఏ అనేది కాలిక్యులేటర్ కంటే ఎక్కువ. నేటి సీఏలు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, ప్రపంచవ్యాప్తంగా అవగాహన, ఎఐ ఆధారిత కమ్యూనికేషన్, నైతికత కలిగి ఉండాలని సూచించారు.

# మిథున్ రెడ్డి అరెస్ట్...

(మొదటి పేజి తరువాయి)

వివాదాస్పద మద్యం పాలసీ రూపకల్పనలో మిథున్ రెడ్డి కీలకపాత్ర పోషించినట్టు సిట్ గుర్తించింది. మిథున్ రెడ్డి ఇవాళ సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. దాదాపు ఆయనను 7 గంటల పాటు ప్రశ్నించిన సిట్ అధికారులు... మరింత సమాచారం సేకరించడం కోసం అరెస్ట్ చేశారు. మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసినట్టు సిట్ వర్గాలు ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం అందించాయి. అంతకుముందు మిథున్ రెడ్డికి ఏపీ హైకోర్టులోనూ, సుప్రీంకోర్టులోనూ ఎదురుదెబ్బలు తగిలాయి. ఆయన ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించగా, సుప్రీంకోర్టు కూడా తోసిపుచ్చింది. దాంతో ఆయన అరెస్ట్ కు మార్గం సుగమమైంది.

కాగా, లిక్కర్ స్కాంలో ఏ1గా రాజ్ కసిరెడ్డి, ఏ2గా వాసుదేవరెడ్డి, ఏ3గా సత్యప్రసాద్ ఉన్నారు. రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఈ కేసులో ఏ5 అని తెలిసిందే. విజయసాయి ఈ కుంభకోణంలో తనను తాను విజిల్ బ్లోయర్ ను అని చెప్పుకుంటున్నప్పటికీ, ఈ కేసులో ఆయన పాత్రపై ఎఫ్ఐఆర్ లో స్పష్టంగా పొందుపరిచినట్టు తెలుస్తోంది. ఐ

## ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు దారుణం

**అమరావతి,జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**:మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రోజాకు సంఘీభావం తెలుపుతూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. మాజీ మంత్రి ఆర్‌కె రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని.. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, నా సోదరి రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన ఆర్‌కె రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్‌కె రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది. టీడీపీ గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు-, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగన్ పేర్కొన్నారు.

## రాజకీయాల్లో రఫారఫా వ్యాఖ్యలేంటి..?

- వైకాపా నేతల తీరుపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్

**అమరావతి,మన జనప్రగతి జూలై 19 :**రపా రపా డైలాగ్ పై మంత్రి సత్యకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో రపా రపా భాష వాడటం తప్పన్నారు. తప్పని తెలుసుకోవాల్సిందిపోయి సమర్థించడం కరెక్ట్ కాదని తెలిపారు. సినిమాల్లో చెప్పినప్పుడు బయట చెబితే తప్పేంటంటారని.. సినిమాల్లో చేసేవన్నీ బయట చెప్పాలనుకోవడం తప్పే అని స్పష్టం చేశారు. సినిమాలో బాలకృష్ణ తొడకొడితే 20 సుమోలు గాల్లోకి ఎగురుతాయి. మహేష్ బాబు 20అంతస్థుల బిల్డింగ్ పైనుంచి రైలులోకి దూకుతారు. బయట అలా చేసి చూపించగలరా అని మంత్రి ప్రశ్నించారు. విషపూరిత వాతావరణంలోకి సమాజాన్ని నెట్టివేస్తున్నాం... మార్పు రావాలని కోరారు. ఇదిలా ఉండగా.. మాజీ మంత్రి పేర్ని నానిపై ఇటీవల కృష్ణా జిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అవనిగడ్డ, పామర్రు నియోజకవర్గాల్లో జరిగిన వైసీపీ కార్యకర్తల సమావేశాల్లో రప్పా రప్పా అనటం కాదు చేసి చూపించండి.. అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పేర్ని నాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ రాష్ట్ర నేత కనపర్తి శ్రీనివాసరావు.. అవనిగడ్డ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ బియ్యం దొంగ పేర్ని నాని.. శాంతిభద్రతలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వెంటనే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరోవైపు పేర్ని నాని వ్యాఖ్యలపై అవనిగడ్డ నియోజకవర్గ టీ-డీపీ, జనసేన పార్టీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## హైకోర్టు సిజెగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## 2027 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

### 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెడతామన్న అమిత్ షా

2027 నాటికి భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ శరవేగంగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ఉత్తరాఖండ్‌లోని రుద్రపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమిత్ షా ప్రసంగిస్తూ, 2014లో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో అభివృద్ధి వేగవంతమైందని తెలిపారు.

గడిచిన పదేళ్లలో దేశాభివృద్ధి 60 శాతం వృద్ధిని నమోదు చేసిందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 వేల కిలోమీటర్ల మేర రైల్వే లైన్లు, రోడ్లు నిర్మించినట్లు అమిత్ షా వెల్లడించారు. వాజ్ పేయి హయాంలో భారతదేశం 11వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, మోదీ పాలనలో నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి ఎదుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలబెట్టేందుకు మోదీ సంకల్పించారని ఆయన పునరుద్ఘాటించారు.

ప్రస్తుతం ఆర్థిక ర్యాంకింగ్స్‌లో అమెరికా, చైనా, జర్మనీ మాత్రమే భారత్ కంటే ముందున్నాయని ఆయన గుర్తు చేశారు. ఇదే విధంగా మనం ముందుకు సాగితే మరో మూడేళ్లలో జర్మనీని అధిగమిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీని కోసం మూలధన వ్యయాల పెంపు, సులభతర వాణిజ్య నిర్వహణ, దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రపంచ కంపెనీలను ఆహ్వానించడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు.

# 17 వార్డులలో ప్లాస్టిక్ కాలుష్య నివారణపై మూడవ శనివారపు ప్రత్యేక కార్యక్రమం




**కర్నూల్లో ప్రతినిధి జూలై 19 (రిపబ్లిక్ న్యూస్):** కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న స్వచ్ భారత్ మిషన్లో భాగంగా, మన రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం క్రింద కర్నూలు నగరపాలక సంస్థ జూలై 19వ తేదీన శనివారం కర్నూలు నగరంలోని 17, వార్డుల్లో **End Plastic Pollution**అనే అంశంతో మూడవ శనివార ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ప్లాస్టిక్ వాడకం వల్ల ఏర్పడుతున్న పర్యావరణ మరియు ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పునర్వినియోగ పదార్థాల ప్రాధాన్యతను వివరించారు . ప్రతి పౌరుడు ప్లాస్టిక్‌కు బదులుగా సహజమైన మరియు పర్యావరణ అనుకూలమైన పదార్థాలను వినియోగించాలనే సందేశంతో ఈ కార్యక్రమం జరిగింది. కర్నూలు ఎమ్మెల్యే, మరియు మన రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ టి.జి.భరత్ అన్న గారి అధేశానుసారం ఈ కార్యకర్మంలో స్థానిక 17వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జి ఎం.చంద్రమోహన్ కార్పొరేట్ర్ కె.పద్మలత రెడ్డి ,కో క్లస్టర్ ఇంచార్జి ఎస్.వినోద్ చౌదరి బూత్ కన్వర్నర్ కె.అనిల్ కుమార్, టి శ్రీ లీల కె.నాగన్న గారు,ఫయాజ్ ,జితేంద్ర గారు ఇతర నాయకులు,పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లను పట్టివేత

## ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు







**కర్నూలు ప్రతినిధి జూలై 19 (రిపబ్లిక్ న్యూస్) :** కల్లూరు మండల పరిధిలోని దుపాడు గ్రామ పరిధిలో హంద్రీనీవా నుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను గ్రామ రెవిన్యూ అధికారి సతీష్ చంద్ర తన సిబ్బందితో దాడులు చేసి పట్టుకొని తహసిల్దార్ కె ఆంజనేయులు ఎదుట హాజరు పరిచారు తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వానిబంధనలు ఉల్లంఘించి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి సతీష్ చంద్ర, గ్రామ రెవిన్యూ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం కై విద్యార్థుల ర్యాలీ




**కర్నూలు ప్రతినిధి జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)**

రానున్న కాలంలో ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించుకొని ఆరోగ్యకర ప్రపంచంలో జీవిద్దాం అంటూ విద్యార్థులు శనివారం ర్యాలీ చేపట్టారు.స్థానిక బి క్యాంపు ప్రాంతంలో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా బి క్యాంపు పరిసర ప్రాంతాలలో ప్రధానోపాధ్యాయులు శంకర్ నేతృత్వంలో ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో విద్యార్థులు ప్లాస్టిక్ వాడకం నిషేధం పై ప్లాస్టిక్ భూతాన్ని అంతమొందించి పుడమి తల్లిని రక్షించు, ప్లాస్టిక్ వాడకం తగ్గించుకొని పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించి పాఠశాల పరిసర ప్రాంతంలో ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్,ఉపాధ్యాయులు ఎన్సిసి ఆఫీసర్ విజయకుమార్,హరి శంకర్,అన్వర్, వెంకటేశ్వర్లు,జమీల్, విజయ్ కుమార్ ,జగన్మోహన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ‘ట్రేడ్’ బకాయిలను చెల్లించకపోతే దుకాణం సీజ్’

- నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు
- ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్

**కర్నూలు ప్రతినిధి జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**






నగరంలో ఉన్న వాణిజ్య సముదాయాల దుకాణదారులు తమ ట్రేడ్ లైసెన్స్ బకాయిలను తక్షణమే చెల్లించకపోతే దుకాణాలను సీజ్ చేస్తామని నగరపాలక పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన ఖడక్‌పుర, అంబేద్కర్ సర్కిల్ తదితర ప్రాంతాల్లో ట్రేడ్ లైసెన్స్ మొండి బకాయిల దుకాణదారులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరపాలక సంస్థకు పన్నులే కీలకమని, వాటిని దుకాణదారులు సకాలంలో చెల్లించి, నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. గత నాలుగు రోజులుగా నగర వ్యాప్తంగా ట్రేడ్ లైసెన్స్ బకాయిల వసూళ్లకు ప్రత్యేక యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నామని, ప్రతి సచివాలయ పరిధిలో ప్రత్యేక బృందాలతో బకాయిలను వసూలు చేస్తున్నట్లు నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో తనిఖీదారులు జిలానీ, మునిస్వామి, హుస్సేన్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

## ప్లాస్టిక్ వాడకంతో చాలా అనర్థాలు ప్రకృతి కి చేటు - మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా







**అనంతపురం, ఆరోగ్యం, జులై 19 ( రిపబ్లిక్ న్యూస్ )**

నెలలోని ప్రతి మూడో శనివారం ఆంధ్రప్రదేశ్ లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ షారోన్ సోనియా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. 2021, 2022 బ్యాచ్ వైద్య విద్యార్థులకు బీట్ ప్లాస్టిక్ అనే థీమ్ పై పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను ప్రిన్సిపాల్ సారథ్యంలో నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా మాట్లాడుతూ .. మన దిన చర్యలో భాగంగా ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని, ప్లాస్టిక్ వాడకం వల్ల వాతావరణం కలుషితమై ప్రకృతి కి, జీవాలకు చాలా నష్టం వాటిల్లుతుందని తెలిపారు. సామాజిక బాధ్యతతో ప్రతి వైద్య విద్యార్థి పూర్తిగా ప్లాస్టిక్ ను నిషేధించడం, మన తోటి వారికి కూడా తెలియజెప్పడం భాధ్యత అని తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వైద్య విద్యార్థులు అభినవ్, అమృత, రుకియా అంజుమ్, భువనేష్, హర్ష శ్రీ విష్ణు, శశాంక్, యామిని ప్రియ, ముక్త శ్రీ, శ్రీ సాయి, గాయత్రి, సాహితి, సాయి శ్రీ లాస్య లకు ప్రశంస పత్రాన్ని మెడల్స్ ను ప్రిన్సిపాల్ డాక్టర్ షారన్ సోనియా అందించి అభినందించారు. చివరగా ప్రిన్సిపాల్ డాక్టర్ షారోన్ సోనియా అందరితో ప్లాస్టిక్ ను నిషేధిస్తామని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర సాధనకే శ్రమిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ శంషాద్ బేగం, ఆచార్య డాక్టర్ శంకర్, సాస నోడల్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ శివ శంకర్ నాయక్, అసిస్టెంట్ నోడల్ ఆఫీసర్లు డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, నరసింహ నాయక్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఆచార్య డాక్టర్ వాల్మీకి శ్రీనివాస్, సీనియర్ ప్రొఫెసర్లు ఆచార్య డాక్టర్ సరళ, ఆచార్య డాక్టర్ శాంతిరెడ్డి, ఆచార్య డాక్టర్ దుర్గ, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ భవాని, డాక్టర్ సుమన్ కుమార్, డాక్టర్ నీరజ, డాక్టర్ ఉమాదేవి, డాక్టర్ సరోజ, డాక్టర్ హైమావతి, డాక్టర్ శైలజ, తదితరులు పాల్గొన్నారు.

# మాంధ్ర.శివానంద రెడ్డి కి వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, సింగపూర్ టేకూరి.నాగేశ్వరావు తరుపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు.





**పాములపాడు జులై 19 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వేంపెంట మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ,కుమారుడు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు తరుపున నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాంధ్ర.శివానంద రెడ్డి ని నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్(డీసీ)ఆల్ఫ్రెడ్,బొమ్మ రాజేష్,బోనపల్లె వినయ్, రత్నాకర్,భాస్కర్,చాకలి ప్రసాద్,మొగిలి శ్రీను,నులక శ్రీధర్, తదితర నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి చేతికి పుష్ప గుచ్ఛం ఇచ్చి పుట్టిన రోజు శుభ్యాంక్షలు తెలియజేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# మాంధ్ర.శివానందరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన వేంపెంట టిడిపి నాయకులు.






**పాములపాడు జులై 19 రిపబ్లిక్ న్యూస్:-**నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాంధ్ర.శివానందరెడ్డికి తన నివాసంలో పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామ నాయకులు కంభం.మోహన్ గౌడ్, లక్ష్మీకాంత రెడ్డి, ఆదిరెడ్డి, తదితర నాయకులు పుష్పగుచ్ఛం,పండ్లు చేతికి అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ఇటువంటి పుట్టిన రోజులు మరెన్నో ఆయన జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# హెల్మెట్.. ప్రాణాలే కాదు ఇంకా చాలా కాపాడుతుంది!

**రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి విరిగిన దవడ ఎముక**
**హెల్మెట్ పెట్టుకుని ఉంటే అలా జరిగేది కాదు**
**ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యుల వెల్లడి**



**హైదరాబాద్ :-ప్రతినిధి జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)**

ఎవరైనా సరే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పోలీసుల నుంచి ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. అయినా చాలామంది ఈ విషయాన్ని విస్మరిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు పలు రకాల సమస్యలు తలెత్తుతాయి. చాలా సందర్భాల్లో తలకు తీవ్ర గాయాలవుతాయి. అప్పుడు ప్రధానంగా లోపలున్న మెదడు దెబ్బతింటుంది. మెదడులో అంతర్గత రక్తస్రావం లేదా కొన్నిసార్లు మరింత తీవ్రమైన సమస్యలు తలెత్తుతాయి. మరికొన్ని సందర్భాలలో వేరే గాయాలు అవుతాయి. ఇలాగే నగరంలోని ఒక వ్యకి సంబంధించిన కేసు వివరాలను నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి అత్యవసర వైద్య విభాగాధిపతి డాక్టర్ ఎంవీఎన్ సురేష్ తెలిపారు. “నగరంలో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడు హెల్మెట్ పెట్టుకోలేదు. దానివల్ల అతడి దవడ ఎముక విరిగిపోయింది. పూర్తిస్థాయి హెల్మెట్ పెట్టుకుని ఉంటే అతడికి ముఖం మీద గానీ, తలకు గానీ ఎలాంటి గాయాలూ అయ్యేవి కావు. కానీ పెట్టుకోకుండా నిర్లక్ష్యంగా వాహనం నడపడం, ప్రమాదానికి గురికావడంతో అతడి దవడ ఎముక విరిగిపోయింది. అలాంటి పరిస్థితుల్లో ఆస్పత్రికి రావడంతో అతడికి అత్యవసరమైన పరీక్షలన్నీ చేసిన తర్వాత.. శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించాం. అయితే చేతులు, కాళ్ల ఎముకలు విరిగితే మామూలు కట్టు కట్టడం లేదా శస్త్రచికిత్స చేస్తే సరిపోతుంది. కానీ, దవడ ఎముక వల్ల అలా చేయడం కుదరదు. పైగా, దవడ ఎముక పైకి.. కిందకి కదలాల్సి ఉంటుంది. అందువల్ల ప్లాస్టిక్ సర్జన్ ఈ శస్త్రచికిత్సను చేపట్టి విజయవంతంగా పూర్తిచేశారు. హెల్మెట్ పెట్టుకుని ద్విచక్ర వాహనం నడిపితే ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయి. ముఖం మీద అయ్యే గాయాలు చాలా సున్నితంగా ఉంటాయి. కొన్నిసందర్భాలలో తలకు గాయాలు అవ్వడం వల్ల అంతర్గత రక్తస్రావం సంభవించి, ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటుంది. మెదడు గాయపడితే దాన్ని సాధారణ స్థితికి తీసుకురావడ చాలా కష్టం అవుతుంది. రోడ్డు ప్రమాదాల్లో కింద పడేటప్పుడు వేగంగా పడతారు. అప్పుడు తల రోడ్డు లాంటి గట్టి ప్రదేశాలకు తగులుతుంది. దాంతో గాయతీవ్రత ఎక్కువగా ఉంటుంది. దీన్ని నివారించాలంటే తలకు పూర్తి రక్షణ కల్పించేలా మంచి నాణ్యమైన హెల్మెట్‌ను ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ధరించాలి. అది మాత్రమే తలకు, మెదడుకు, ముఖానికి పూర్తి రక్షణ కల్పించగలదు. అది చాలా రకాల ప్రమాదాలను నివారిస్తుంది” అని డాక్టర్ ఎంవీఎన్ సురేష్ సూచించారు.

# తాల్ సైనిక్ క్యాంపులో జి. పుల్లయ్య కళాశాల విద్యార్థి ప్రతిభ





**కర్నూలు, ప్రతినిధి జూలై 19 (రిపబ్లిక్ న్యూస్ )**

ఈనెల 7 నుండి 16వ తేదీ వరకు అనంతపూర్ లో జరిగిన ఇంటర్ గ్రూప్ తాల్ సైనిక్ పోటీలలో జి. పుల్లయ్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి.సుశాంత్, %×××% ఈసీఈ. పాల్గొని, టెంట్ పిచ్చింగ్ మరియు అబ్స్టికల్ ట్రైనింగ్ లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా రవీంద్ర విద్యా సంస్థల చైర్మన్ శ్రీ జీ.వీ.ఎం మోహన్ కుమార్ సుశాంత్ ని అభినందించారు. మోహన్ కుమార్ మాట్లాడుతూఎన్ సి సి వల్ల క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి మరియు సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందిస్తుందని అంతేకాకుండా, ఇది రక్షణ దళాలలో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుంది, ప్రత్యేకించి రాత పరీక్షలో రాయితీలు మరియు బోనస్ మార్కులను అందిస్తుందని తెలియజేశారు. కళాశాలలో ఎన్ సిసి ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఇలా పథకాలు సాధించడం తనకెంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా రిపబ్లిక్ పెరేడ్లో కళాశాల తరపున పాల్గొన్న ధరణి కుమార్ కు ఎన్ సి సి కమాండర్ ఇటీవల అందజేసిన జ్ఞాపికను బహికరించి ఇరువురిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి శ్రీనివాసరావు, డీన్ అడ్మిన్ డాక్టర్ ఎం గిరిధర్ కుమార్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ జీ శశికుమార్ మరియు ఏఎన్ఓ ఎన్ సి సి,అసిస్టెంట్ ప్రొఫెసర్ మధు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలి

## స్వచ్ఛ అనంతపురంను తీర్చిదిద్దాలి -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్







**అనంతపురం, ప్రతినిధి,జులై 19 ( రిపబ్లిక్ న్యూస్ ) :** ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయాలని, స్వచ్ఛ గ్రామం, అనంతపురం, ఆంధ్రప్రదేశ్, దేశాన్ని తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పిలుపునిచ్చారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నార్పల మండలంలోని బొందలవాడ గ్రామ పంచాయతీలో "అంతం - ప్లాస్టిక్ కాలుష్యం" అనవసరమైన ప్లాస్టిక్‌లు, సంబంధిత కాలుష్యాన్ని నివారించాలనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రతినెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర అనే నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం ఈరోజు గ్రామంలో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదాన్ని అనంతపురం మున్సిపాలిటీలో ఇప్పటికే అమలు చేయడం జరిగిందని, ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా దానిని అమలు చేస్తున్నామన్నారు. రోజు ఇంటి దగ్గర నుంచి చెత్త సేకరణతో పాటు దానిని ఎస్.డబ్ల్యు.పి.సి షెడ్ కు తీసుకువచ్చి దాని ప్రాసెసింగ్ పై దృష్టి పెడుతున్నామన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న చెత్తను తొలగించే పని మొదలైందని, రాబోయే రోజుల్లో జిల్లాను స్వచ్ఛ అనంతపురంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ప్రజలు కూడా ఇంటా, బయట, కార్యాలయాల్లో, అన్నిచోట్ల పరిశుభ్రతని పాటించాలన్నారు. ఈ కార్యక్రమం కింద సందేశం స్ఫూర్తిదాయకంగా ఉండాలని, గ్రామం, ఇళ్లు, బడి, వీధులు బాగుండాలని, అప్పుడు గ్రామం, జిల్లా, దేశం బాగుంటుందన్నారు. జిల్లాలో ఒక మంచి చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం గ్రామంలో ఉండడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కింద కలెక్టరేట్ లో ప్లాస్టిక్ బాటిల్ వాడడం లేదని, ఎక్కడ ప్లాస్టిక్ బాటిల్స్ వాడరాదని, ప్లాస్టిక్ వాడకుండా ప్రత్యామ్నాయాలు వాడాలన్నారు. ఇంటి వద్దనే పరిశుభ్రత చర్యలు వాడడానికి ఉపాధి హామీ కింద చాలా పనులు ఉన్నాయని, వాటిని ఉపయోగించుకోవాలన్నారు. గ్రామంలో నిలబడే నీటి వద్ద కమ్యూనిటీ సోక్ పిట్లను ఏర్పాటు చేయాలని, దాని ద్వారా నీరు ఇంకి బోర్లు రిచార్జ్ అవుతాయన్నారు. ఇంటిపైన రూఫ్ టాఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ లు ఏర్పాటు చేసి నీరు ఇంకెలా చూడాలన్నారు. నీటిని మీరు కాపాడాలని, అనంతరం నీరు వాడాలని సూచించారు. గ్రామంలో బీటీ రోడ్లను, ఓపెన్ జిమ్, డ్రైన్స్ ను మంజూరు చేస్తామన్నారు.

### గోకులం షెడ్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఈ సందర్భంగా గ్రామంలో రైతు రామాంజనేయులు తండ్రి నల్లప్పకు ఉపాధి హామీకి పథకం కింద గోకులం షెడ్డు 2.30 లక్షల రూపాయలతో మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయగా, షెడ్డును రిబ్బన్ కట్ చేసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రైతుతో మాట్లాడుతూ పశువులకు మేత ఎక్కడ నుంచి తీసుకొస్తారు, మీకు పొలం ఎంత ఉంది, ఏ పంట పెట్టారు, ఈ షెడ్డు మీకు అనుకూలంగా ఉంటుందా అంటూ పలు వివరాలను ఆరా తీసి షెడ్డును మంచిగా ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం అక్కడే కంపోస్ట్ పిట్ కు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. తదనంతరం ఉపాధి హామీ కింద లబ్ధిదారురాలు లక్ష్మీదేవి ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు భూమి పూజ చేసి, దీనివల్ల ఏం ఉపయోగాలు ఉంటాయనేది లబ్ధిదారులను అడిగి తెలుసుకుని, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

### ఎస్.డబ్ల్యూ.పి.సి షెడ్ తనిఖీ

ఆ తర్వాత గ్రామంలోని చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రం (ఎస్.డబ్ల్యూ.పి సి షెడ్)ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలో చెత్త తీసుకువచ్చి తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని, వర్మీ కంపోస్ట్ అమ్మకాలు కొనసాగించాలని ఆదేశించారు. ఇక్కడ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గ్రామంలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ తీర్చిదిద్దాలని స్వచ్ఛంద ప్రతిజ్ఞను జిల్లా కలెక్టర్, అందరిచేత ఏపీఓ%అ% చేయించారు. తదనంతరం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను తనిఖీ చేశారు. గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మరుగుదొడ్లను తనిఖీ చేసి, పాఠశాల ఆవరణంలో రూఫ్ ఆఫ్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటుకోసం జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో క్లాప్ మిత్రలను జిల్లా కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్, సర్పంచ్ లు సన్మానించారు. ఇంటింటికి చెత్త బుట్టలను, క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలకు సంబంధించి కోటిన్నర రూపాయల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ మహిళలకు అందజేశారు. చివరగా సర్పంచ్, ఉప సర్పంచ్ లు జిల్లా కలెక్టర్ కు చిరు జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ నాగరాజునాయుడు, జడ్పి సిఈఓ శివశంకర్, పిడి సలీం భాష, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ రామ సుబ్బారెడ్డి, సర్పంచ్ ఆలం శిరీష, ఉప సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు, తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో మమతాదేవి, ఏపీవో ఎర్రమ్మ, పంచాయతీ సెక్రెటరీ, వార్డు మెంబర్ లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**శ్రీ సత్యసాయి, ధర్మవరం, జులై 19 ( రిపబ్లిక్ న్యూస్ )**
జిల్లాను ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శనివారం ధర్మవరంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన" పై నిర్వహించిన భారీ ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ మాట్లాడుతూ..మానవాళి మనుగడకు ప్లాస్టిక్ ను నిర్మూలించడం ఎంతో ముఖ్యం అన్నారు. ప్రధానంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వాడడం ఆపి జూట్ బ్యాగులను వినియోగించాలన్నారు. ప్రతి ఒక్కరూ షాపింగ్ కు వెళ్ళినప్పుడు ప్లాస్టిక్ కవర్ల బదులు జూట్ బ్యాగ్ లను వాడాలన్నారు. తోపుడు బండ్ల వ్యాపారులు మొదలు పెద్ద పెద్ద షాపులు, సూపర్ మార్కెట్లు.. మొదలైన వ్యాపారులు ప్లాస్టిక్ కు బదులు జూట్ బ్యాగులు, క్లోత్ బ్యాగులను వినియోగదారులకు ఇవ్వాలన్నారు. ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ వినియోగంపై ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజల భాగస్వామ్యం అవసరం అన్నారు. అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు ప్లాస్టిక్ నిర్మూలన - జూట్ బ్యాగుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా "స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై నిర్వహించిన భారీ ర్యాలీను ప్రారంభించి " స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన ప్రత్యామ్నాయాల వినియోగం" పై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తాననని విద్యార్థులు, ప్రజలతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.

**స్వచ్ఛతా కార్మికులను సన్మానించిన జిల్లా కలెక్టర్**

"స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతకై అమూల్యమైన సేవలను అందిస్తున్న స్వచ్ఛతా కార్మికులు పుల్లన్న, కాటమయ్య ..లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

**మున్సిపల్ పార్కును సందర్శించిన జిల్లా కలెక్టర్**

శనివారం ధర్మవరం గాంధీనగర్, రైల్వే స్టేషన్ రోడ్డు నందు గల మున్సిపల్, బట్టర్ ఫ్లై పార్కు లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పార్కుల అభివృద్ధికి పలు సూచనలు జారీ చేశారు.బట్టర్ ఫ్లై పార్కు నందు లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఇచ్చే విధంగా తీర్చిదిద్దాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్స్ వెల్ఫేర్ డి,డి కుష్బూ కొఠారికి ఏఐఎస్ఎఫ్ నాయకుల వినతి

**జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి**

**జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ బిసి వసతిగృహాలు నిర్మించాలి**

**విద్యార్థులకు ట్రంకు పెట్టెలు ప్లేట్లు గ్లాసులు దుప్పట్లు దోమతెరలు ఇవ్వాలి**



**అనంతపురం, ఎడ్యుకేషన్, జులై 19 (రిపబ్లిక్ న్యూస్ )** జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు అనంతపురం జిల్లా బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొటారిని వారి కార్యాలయం నందు కలిసి ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతరాయుడు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు ట్రంకు పెట్టెలు, దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు, దోమతెరలు ఇవ్వాలని తెలిపారు. నగరంలోని అరవింద్ నగర్ లో శ్రీనగర్ కాలనీలో ఉన్న బీసీ బాలురు ఇంటర్మీడియట్ డిగ్రీ హాస్టల్ విద్యార్థులకు వసతి గృహాల నుండి కళాశాలకు చాలా దూరం ఉన్నందువలన విద్యార్థులు కళాశాల చేరుకోలేక మొదటి తరగతి మిస్ అవుతున్నారు. కావున ప్రభుత్వ వసతి గృహాలు దగ్గర్లో ఏర్పాటు చేయాలన్నారు. బీసీ హాస్టల్ విద్యార్థులకు కళాశాలలో వసతి గృహాలు స్థానికంగా ఉండేలా నిర్మించాలని డి.డి.కి వినతిపత్రం అందజేశారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్ నగర ఉపాధ్యక్షులు సమీర్ నగర నాయకులు సాయి తరుణ్ హాస్టల్ విద్యార్థులు మహేష్ ప్రసాద్ అరవింద్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధికి కాదు అవినీతికి మేము వ్యతిరేకం

## నగర అభివృద్ధికి మంజూరై రద్దైన 211 పనులకు బాద్యులు ఎవరు

### ఎమ్మెల్యే దగ్గుపాటిని ప్రశ్నించిన మేయర్ మహమ్మద్ వసీం

**అనంతపురం, కార్పోరేషన్, జులై 19 ( రిపబ్లిక్ న్యూస్ )**
నగర అభివృద్ధికి కాదు అవినీతి,అక్రమాలకు మేము వ్యతిరేకమని నగర మేయర్ మహమ్మద్ వసీం స్పష్టం చేశారు. తన క్యాంపుకార్యాలయంలో శనివారం నగర మేయర్ మహమ్మద్ వసీం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ యేడాది పాలనలో చెప్పుకోవడానికి చేసింది ఏమి లేక పదే పదే అసత్య ప్రచారాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు.టీడీపీ నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలు ప్రశ్నిస్తారన్న భయంతో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభివృద్ధికి మేయర్ అడ్డుపడుతున్నారంటూ కొత్త రాగం అందుకున్నారన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ పాలకవర్గం నగర అభివృద్ధికి కోసం రూ.59 కోట్లతో 450 పనులకు ఆమోదం తెలిపిందని,మీరు నగరంలో భూమి పూజలు చేస్తున్న పనులు కూడా మేము ఆమోదం తెలిపినవేనని గుర్తించాలన్నారు.నగర పాలక సంస్థలో 50 మంది సభ్యులు ఉంటారని మీరు ఎక్స్ అఫిషియో సభ్యులు



మాత్రమేనన్నారు.అదే విధంగా రూ.19.06 కోట్లతో 211 పనులకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ కూడా అయిన పనులను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రద్దు చేశారని వీటికి బాద్యులు ఎవరని ఎమ్మెల్యే ను ప్రశ్నించారు. నగర ప్రజలు పన్నుల రూపంలో చెల్లిస్తున్న ప్రతి రూపాయి వృధా కాకుండా బాధ్యతాయుతంగా ఖర్చు చేయాలన్నదే మా పాలకవర్గం లక్ష్యం అని ఆయన స్పష్టం చేశారు.నగర అభివృద్ధితోపాటు డివిజన్ ల పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎప్పుడూ ముందుంటామని మీ పార్టీలో చేరిన 3 కార్పొరేటర్లను అడిగినా చెపుతారన్నారు.నేటి స్టాండింగ్ కమిటీ సమావేశంలో సైతం నగర అభిరుద్ధికి సంభందించి రూ.9.29 కోట్లతో చేపట్టనున్న 39 పనులతోపాటు నగరంలో లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం 3 చోట్ల నగర పాలక సంస్థ స్థలాలను విద్యుత్ శాఖకు కేటాయించేందుకు సమావేశంలో ఆమోదించామన్నారుఇప్పటికైనా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసత్య ప్రచారాలు మాని అభిరుద్ధిపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.

ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు నరసింహులు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ నగర అభిరుద్ధి కోసం నగర పాలక సంస్థ సాధారణ నిధులు కాకుండా ఒక్క రూపాయి రాష్ట్ర నిధులు తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి డంపింగ్ యార్డ్ ను నారాయణ పురం పంచాయతీకి మార్చాలని చూశారని,ఎన్నికల కోడ్ మూలంగా అప్పట్లో ఆ పక్రియ ఆగిపోయిందన్నారు.అయితే ప్రస్తుతం అక్కడ డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతుంటే స్థానికులు వ్యతిరేకిస్తుంటే వారితో ఎమ్మెల్యే మాట్లాడాల్సింది పోయి మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అడ్డుకుంటున్నారని టీడీపీ నేతలు మాట్లాడటం సమంజసం కాదన్నారు.సమావేశంలో కార్పొరేటర్లు రహంతుల్లా, ,శ్రీనివాసులు,కమల్ భూషణ్,వైసీపీ నాయకులు కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీలో వరల్డ్ రికార్డ్ సాధిస్తాం

**స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి**

**సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ర్యాలీ**

**ప్లాస్టిక్ రహిత బ్యాగ్ ల కేంద్రం ప్రారంభం.. ప్రజలకు అవగాహన**

**డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులు పంపిణీ**

**ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసుల నమోదుకు కూడా వెనుకాడం**











**అనంతపురం, కార్పోరేషన్, జులై 19 (రిపబ్లిక్ న్యూస్ )**
ప్లాస్టిక్ రహిత బ్యాగులు తయారీలో త్వరలో వరల్డ్ సాధిస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. శనివారం నగరంలోని పాతవూరులో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్, మెప్మా సిబ్బందితోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున నగరంలో ర్యాలీ నిర్వహించారు. సే నో టు ప్లాస్టిక్ బ్యాగ్ అనే నినాదంతో ఓల్డ్ టౌన్ లోని గాంధీ విగ్రహం వరకు ఈ ప్రదర్శన సాగింది. అక్కడ ప్లాస్టిక్ రహిత నగరం కోసం తాము పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నగరపాలక సంస్థ వద్ద మెప్మాతో పాటు డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో తయారు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగుల కేంద్రాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఇక్కడ ప్లాస్టిక్ కవర్లు, స్పూన్లు, ఇతర కప్పుల స్థానంలో ఏ వస్తువులు వినియోగించవచ్చో అన్నదానిపై అవగాహన కూడా కల్పించారు. డిస్కవరీ అనంతపురం అనిల్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే 95 శాతం ప్లాస్టిక్ కవర్లను నిషేధించామని ఇంకా దీనికోసం బలంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చడమే తమ లక్ష్యం అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళలు పాత చీరాలతో బ్యాగులు తయారు చేస్తున్నారన్నారు. వీటిని ఒక్కసారి మాత్రమే వాడకుండా వాష్ చేసుకుని మళ్లీ మళ్లీ వాడుకోవచ్చని అన్నారు. త్వరలోనే ఈ ప్లాస్టిక్ రహిత బ్యాగుల తయారీని పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఇది ఒక వరల్డ్ రికార్డుగా నిలుస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ఇంకా ఎవరైనా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేసేందుకు కూడా వెనకాడమని ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, మెప్మా పిడి విశ్వజ్యోతి, కార్పొరేటర్లు జనబలం బాబా, బాలాంజనేయులు, పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్లు బల్లా పల్లవి, రంగాచారి, పావురాల శేఖర్, గుర్రం నాగభూషణం, రమేష్, సాకే లక్ష్మీనరసింహ, ఫిరోజ్ అహ్మద్, టిఎన్టియుసి మోహన్ కుమార్, దత్తాత్రేయ ఆలయ కమిటీ చైర్మన్, ఆటో హబ్ దాదు, ముస్తాక్, శ్రీనివాస్ గౌడ్, మెప్మా సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతో - సంపూర్ణ ఆరోగ్యం

## డి యం హెచ్ ఓ . డా .ఈ .బి .దేవి




**అనంతపురం, ఆరోగ్యం, జులై 19 ( రిపబ్లిక్ న్యూస్ ) :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రతి నెల మూడో శనివారం నిర్వహించేటువంటి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి తమ కార్యాలయ సిబ్బందితో కలిసి కార్యాలయం ఆవరణం నందు ప్రాంతాన్ని శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఈ బి దేవి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారు నివసించే ప్రాంతంలో వారు పనిచేసే ప్రాంతంలో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆరోగ్యమే మహాభాగ్యమని కావున ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ప్రోగ్రాం అధికారులు డా. యుగంధర్, డానారాయణస్వామి,డా విష్ణుమూర్తి,డా నరేంద్రరెడ్డి, హెచ్ ఈ ఈ ఓ నాగరాజు,డెమో త్యాగరాజ్,ఆరోగ్య బోధన అధికారి గంగాధర్,పి యం ఓ నాగన్న ,ఎన్ హెచ్ ఎం కిషోర్ కుమార్, పణి తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కమిటీ నియామకం

## బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్



**అనంతపురం, అర్బన్, జులై 19 (రిపబ్లిక్ న్యూస్ ):**
నగరంలో టవర్ క్లాక్ దగ్గర ఉన్న బిజెపి అధ్యక్షుని వ్యక్తిగత కార్యాలయం నుంచి శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా నూతన కమిటీని బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన జాబితా విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండ రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లా పతాధికారులని నియమించడం జరిగింది. శనివారం నుంచి వీరు మూడు సంవత్సరాల పాటు కమిటీ బాధ్యతలను నిర్వహిస్తారు. జిల్లా కమిటీ నియామక ప్రకారం నూతనంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అశోక్ రెడ్డి, శ్రీదేవి, ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులుగా నాగరాజు, ఈశ్వర్ ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, ఆదినారాయణ,మారుతి గోవింద్ ప్రసాద్, దేవరాజ్, కార్యదర్శులుగా నాగేంద్రబాబు కవితా శర్మ ,మల్లేశ్వరి ,చైతన్య కిషోర్, నారాయణరెడ్డి, అరుణమ్మ జిల్లా కోశాధికారిగా అయ్యన్న, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ దినేష్ రెడ్డి, ఐటీ సెల్ కన్వీనర్ భీమ శేఖర్ లను నియమించడం జరిగింది.

# స్వచ్ఛతలో ముందున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిలబెట్టడమే మన లక్ష్యం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట పట్టణంలో పుర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన “స్వచ్ఛ ఆంధ్ర – సురక్షిత ఆంధ్ర” కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూప్లాస్టిక్ మాలిన్యానికి చెక్ పెట్టి, పునర్వినియోగ సంచుల వాడకాన్ని ప్రోత్సహించడమే మన భవిష్యత్ తరాలకు ఇచ్చే గొప్ప బహుమతి” అని తెలిపారు. ప్రతి ఒక్కరిని చైతన్య పరచి ప్లాస్టిక్ రహిత జీవితాన్ని ఆచరణలో పెట్టే వరకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, సామాజిక సంస్థలు సమిష్టిగా ముందుకు సాగాలి. ప్లాస్టిక్ విని యోగాన్ని తక్షణం నిలిపివేసి పర్యావరణహితం కలిగిన ప్రత్యామ్నాయాలను స్వీకరించాలి” అని పిలుపు నిచ్చారు. అదేవిధంగా, “స్వచ్ఛతలో ముందున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను నిల బెట్టడమే మన లక్ష్యం” అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, పొందూరి సుధాకర్ సచివాలయ, మెప్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ పిట్టల శ్రీదేవికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శుభాకాంక్షలు.





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు నందిగామ పట్టణం కాకాని నగర్ నందు నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నూతనముగా నియమితులైన పిట్టల శ్రీదేవి ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిట్టల శ్రీదేవి ని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయం నుండి కళ్ళకు గంతలు కట్టుకొని ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్ గాంధీ కి వినతి పత్రం ఇస్తు నిరసన



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఈ సందర్భంగా సి ఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి. ఇంజనీరింగ్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. కార్మికులందరికీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. కార్మికులందరికీ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ప్రభుత్వం తక్షణమే కార్మిక సంఘం నాయకులను పిలిచి చర్చ జరిపి సమస్యలు పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, మద్దతు తెలియజేశారు. మున్సి పల్ ఇంజనీరింగ్ విభాగ నాయ కులు పరిమి రవి, దారెల్లి అశోక్ కుమార్, కండెల శ్రీను, మార్క పూడి దాసు, బ్రహ్మం, తమ్మ వరపు బాల్, అనంద్, తదితరు లు పాల్గొన్నారు.

# గుణదల PACS ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సామినేని ఉదయభాను




**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
ది గుణదల ప్రాథమిక వ్యవసా య సహకర పరమితి సంఘం పాలకవర్గ ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమానికి ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావుతో కలిసి అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను. ది గుణదల ప్రాథమిక వ్యవసాయ సహకర పరమితి సంఘం పాలకవర్గ చైర్మన్ గా యలమం చిలి రాజేంద్రప్రసాద్, డైరెక్టర్ గా జనసేన పార్టీ మూడో డివిజన్ అధ్యక్షులు గుత్తికొండ కృష్ణ మోహన్, మరో డైరెక్టర్ గా రాజులపాటి సూర్య నారాయణ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ నందిగామ

## నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి.

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు, ప్రభుత్వ విప్, నందిగామ శాసన సభ్యురాలు, తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు నందిగామ పట్టణ పరిధిలో శ్రీవిద్య విద్యాలయం నందు ఏర్పాటుచేసిన కార్య క్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మాట్లాడుతూ ప్లాస్టిక్ ని శాశ్వతంగా నిషేధిద్దాం మన షాపింగ్ లు కోసం మన సొంత క్లాత్ సంచులనే వాడుదాం భావితరాల ఆరోగ్యం కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శిం చిన ఎగ్జిబిషన్ స్టాల్ ను సందర్శించారు. ఈ కార్యక్రమం లో కమిషనర్ జి.లోవరాజు, సానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రాము, ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీ నారాయణ, విద్యాసంస్థల కరస్పాండెంట్ మేకల రాము, సచివాలయ సిబ్బంది పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# సాస ప్రోగ్రాంలో భాగంగా ఏరియా హాస్పిటల్ కు విచ్చేసిన స్టేట్ విజిలెన్స్ కమిషనర్



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ ఏరియా హాస్పిటల్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ స్టేట్ విజిలెన్స్ కమిషనర్ బి.సి.కె నాయక్ నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ఏరియా హాస్పిటల్ చైర్ పర్సన్ వేపూరి నాగేశ్వరరావు తదుపరి నందిగామ ఏరియా హాస్పిటల్ నోడల్ ఆఫీసర్ గా విచ్చేసిన బి సి కె నాయక్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పరిశీలించి రోగుల కు తగిన ట్రీట్మెంట్ జరుగుతుం దా లేదా అని పేషంట్లతో మాట్లాడి వారికి కావాల్సిన సౌలభ్యాల కల్పించాలని హాస్పటల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు తదుపరి ఏరియా హాస్పటల్ చైర్మన్ మాట్లాడుతూ భాగంగా సాసా ప్రోగ్రాంలో ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం లో భాగంగా ప్లాస్టిక్ నివారణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని దీనిపై ప్రతి ఒక్కరు హాస్పటల్ల సిబ్బంది అవగాహన కలిగి అందరికీ అవగాహన కల్పించాలని ప్లాస్టిక్ భూతాన్ని తరిమి కొట్టేలాగా ప్రతి ఒక్కరు చర్య తీసుకోవాలని మనం వాడే వస్తువులకు ప్లాస్టిక్ ని దూరం చేయాలని హాస్పటల్ తరఫున ప్రజల ఆరోగ్యమే మన శ్రేయస్క రమని భావిస్తూ హాస్పటల్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ ప్రతి ఒక్కరిని ప్లాస్టిక్ కి దూరంగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ వెంకటేశ్వర రావు ఆర్ ఎం ఓ డాక్టర్ రమేష్. డాక్టర్స్ హెడ్ సిస్టర్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములవుదాం.

**- మన ఆరోగ్యాన్ని, ఆర్థిక ఆరోగ్యాన్నీ, పర్యావరణాన్నీ కాపాడుకుందాం - ప్రతి గ్రామాన్నీ స్వచ్ఛ గ్రామం, స్వర్ణగ్రామంగా తీర్చిదిద్దుదాం**

**- సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం చట్టరీత్యా నేరం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
మన ఆరోగ్యాన్ని, పర్యావరణా న్నీ, ఆర్థిక ఆరోగ్యాన్నీ కాపాడు కుందామని, ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. శనివారం నందిగామ మండలం, పెద్దవరం గ్రామంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్ర మంలో కలెక్టర్ లక్ష్మీశ. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి నెలా మూడో శనివారం ప్రత్యేక థీమ్‌తో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమా లను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది జనవరిలో న్యూ ఇయర్ - క్లీన్ స్టార్ట్‌తో కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ నెల ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతమొం దిద్దాం ఇతివృత్తంతో కార్యక్రమా లు నిర్వహిస్తున్నట్లు వివరించా రు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ వస్తువు ల వినియోగం దిశగా ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు ఈ కార్యక్రమాలను ఊరూవాడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం లేచింది మొదలు, పడుకునే వరకు రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ భాగమై పోయిందని. ఇది ఇలానే కొన సాగితే పర్యావరణానికీ, మన ఆరోగ్యానికీ పెను ముప్పు తప్ప దని, భావితరాల మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. ప్లాస్టిక్ వస్తువులను విచ్చలవిడి గా వాడి బయటపడేస్తే. అవి డ్రెయిన్లలోకి చేరుతాయని, దాంతో కాలువలు పూడుకు పోయి మురుగునీరు రోడ్లపైకి వస్తుందన్నారు. దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలబారినపడే ప్రమాదముందన్నారు. అదే విధంగా భూమిలోకి చేరిన ప్లాస్టిక్‌లు మైక్రో ప్లాస్టిక్స్‌గా మారి మనల్ని మెల్లమెల్లగా కబళించే స్తాయన్నారు. ఈ నేపథ్యంలో తొలి అడుగుగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి దూరంగా ఉందామని, క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్, పేపర్ ప్యాకింగ్ వంటివాటికి చేరువవు దామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.
వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర కోసం కలిసికట్టుగా అడుగేద్దాం. ప్రధాని, ముఖ్యమంత్రి దార్శని కతకు ప్రతిరూపాలైన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి సమష్టిగా కృషిచేద్దామని. మన సుంటే మార్గం ఉంటుందని, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువు ల వినియోగానికి ప్రాధాన్యమి వ్వాలన్నారు. 120 మైక్రాన్ల కంటే తక్కువ మందమున్న పాలిథీన్ కవర్లు వినియోగించినా, ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ వస్తువులు వినియోగించినా చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘి స్తే చట్టపర చర్యలు తప్పవని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.
కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయ వస్తువులు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు తదితరాలతో ఏర్పాటుచేసిన స్టాళ్లను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. తడి చెత్త – పొడిచెత్తను సక్రమంగా, క్రమశిక్షణతో, నిబద్ధతతో వేరుచేసి ఇస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న 12 మందికి మొక్కలు, సర్టిఫికెట్లు, జ్యూట్ బ్యాగులు అందించారు. అదేవిధంగా గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలనపై, ప్రత్యామ్నాయాల వినియోగంపై అవగాహన కల్పించే దిశగా ప్రయత్నిస్తానని, మన ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషిచేస్తానంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పెద్దవరం గ్రామ సర్పంచ్ బాణవ త్ చిన్నదేవి, ఉప సర్పంచ్ మంగునూరి సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు సింగంశెట్టి నాగేశ్వరరావు, బాణవత్ చిలకమ్మ, గ్రామ పెద్దలతో పాటు నందిగామ ఆర్‌డీవోకె.బాలకృష్ణ, డీపీవో పి.లావణ్యకుమారి, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డీఎల్‌పీవో రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

# చింతిర్యాలకు ఆర్టీసీ బస్సు సర్వీస్ పునరుద్ధరణ

## జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కృషి తో నూతన బస్సు ప్రారంభం





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్ర విభజన తరువాత నిలిచి న ఆర్టీసీ బస్సు సర్వీసు చింతి ర్యాల గ్రామానికి తిరిగి పునరుద్ధ రించబడింది. ప్రజల ఆకాంక్షను గుర్తించిన జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వ్యక్తిగతంగా ఆర్టీసీ అధికారులతో చర్చించి, వారీ చొరవ తీసుకుని ఈ సేవను మళ్లీ అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ మేరకు జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోలో నూతన బస్సును ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కొత్త బస్సు హుజూర్నగర్ నియోజకవర్గంలోని మల్లారెడ్డి గూడెం మండలంలోని దొండపాడు, శోభనాద్రిగూడెం, మల్లారెడ్డిగూడెం మీదుగా చింతిర్యాల వరకు నడవనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ సర్పంచులు, ఆర్టీసీ అధికారులు, పార్టీ నాయ కులు, వందలాది మంది గ్రామ స్థులు పాల్గొన్నారు. బస్సు పున రుద్ధరణ సందర్భంగా గ్రామస్థ లు ఎమ్మెల్యేని అభినందిస్తూ ఘనంగా స్వాగతం పలికారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల అవసరమే ప్రభుత్వ ధ్యేయం. చింతిర్యాలకు తిరిగి బస్సు సర్వీస్ పునరుద్ధరణ చేయడం నా బాధ్యతగా భావించాను. గత కొన్ని సంవత్సరాలు గా ప్రజలు బస్సు లేక తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, ఉద్యోగు లు పక్క గ్రామాలకు చేరుకోవడం చాలా కష్టం అయింది. ఇప్పుడు ఈ సర్వీసు పునరుద్ధరించబడిన నేపథ్యం లో దొండపాడు, శోభనాద్రిగూ డెం, మల్లారెడ్డిగూడెం, చింతి ర్యాల గ్రామాల ప్రజలకు అనేక ప్రయోజనాలు కలుగుతాయి. ఈ బస్సు ప్రజలకు ఎక్కువగా ఉపయోగపడేలా, నిరంతరం కొనసాగించేందుకు ఆర్టీసీ అధికారులతో క్రమం తప్ప కుండా సమన్వయం చేస్తాను. ప్రజల అభివృద్ధే నా లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు, శ్రీరాం దొరబాబు, కొండా రెడ్డి, కొఠారి సత్యనారా యణ ప్రసాద్, కౌన్సిలర్ నకిరకంటి వెంకట్, కోటి రెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం ఎం.వై దానం, ఆర్టీసీ ఈడి జి విజయరత్నం, ఆర్టీసీ డిపో మేనేజర్, కళ్యాణం కృష్ణారావు, పొందూరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విపత్తుల వేళ ప్రాణాలు నిలిపే భీష్మ

**- సంక్షోభ సమయాన సకాలంలో వైద్య సేవల్లో ఇదో గేమ్ ఛేంజర్ - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
విపత్తుల సమయంలో తక్షణం వైద్య సేవలు అందించి మనుషు ల ప్రాణాలను కాపాడే విషయం లో భారత్ హెల్త్ ఇనీషియేటివ్ ఫర్ సహయోగ్, హిత అండ్ మైత్రి (భీష్మ-BHISHM) గేమ్ ఛేంజర్ అని, సంక్షోభ సమయం లో ఆపదలో ఉన్నవారికి ఈ పోర్టబుల్ హాస్పిటల్ ప్రాణాలు నిలపడంలో కీలకపాత్ర పోషి స్తుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. భూకంపాలు, వరదలు, తుపాన్లు వంటి విపత్తుల సమయంలో యుద్ధ ప్రాతిపదికన అత్యవసర వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం భీష్మ ప్రాజెక్టును అభివృద్ధి చేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా మంగళగిరి ఎయిమ్స్‌కు మూడు భీష్మ క్యూబ్స్ రాగా. వీటికి సంబంధించి శనివారం జరిగిన ప్రదర్శన, వర్క్‌షాప్‌నకు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ హాజరయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తుల సమయంలో ఉపయోగించుకు నేందుకు వీలుగా దేశ వ్యాప్తంగా గుర్తించిన వైద్య సంస్థల్లోనూ, ఎయిమ్స్‌ల్లోనూ భీష్మ క్యూబ్‌లను అందుబాటులో ఉంచడం జరుగుతోందన్నారు. విపత్తుల సమయంలో అవసరమున్న చోటుకు చాలా తేలిగ్గా ఈ క్యూబ్‌ను తరలించి, వైద్య సేవలు అందించవచ్చని. గోల్డెన్ హవర్‌లో అత్యవసర వైద్య సేవలు అందించేందుకు భీష్మ క్యూబ్ ఎంతగానో ఉపయోగప డుతుందన్నారు. ఈ క్యూబ్‌లో ఆధునిక టెంట్లు, మినీ ఆపరేష న్ థియేటర్, మందులు, సర్జికల్ టూల్స్, అడ్వాన్స్‌డ్ మెడికల్ ఎక్విప్‌మెంట్ వంటివి ఉంటాయ న్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజె న్స్, డేటా అనలిటిక్స్, రియల్ టైమ్ మానిటరింగ్ మిళితంగా ఈ భీష్మ వ్యవస్థ పనిచేస్తుందని వివరించారు. మేకిన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌లకు ఈ వినూత్న భీష్మ వ్యవస్థ ప్రతీక అని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# ప్రగతి సూచికల లక్ష్యాల సాధనకు కృషిచేయండి

**- పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు స్వర్ణాంధ్ర వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయండి**

**- మనిషి మనుగడకు కీలకమైన నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి**

**- భూగర్భ జలాలను విచ్చలవిడిగా వినియోగించకుండా అవగాహన కల్పించాలి**

**- స్వయం సహాయ సంఘాల రుణాల మంజూరుతో పాటు సద్వినియోగమూ కీలకమే**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల వారీగా దార్శనిక ప్రణాళికల రూపకల్పన జరిగిందని, శాఖల వారీగా కీలక పురోగతి సూచికలు (కేపీఐ)లపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు. శనివారం కలెక్టర్ లక్ష్మీశ గ్రామీణ నీటి సరఫరా, భూగర్భ జలాలు, ఇరిగేషన్, సెర్ప్, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులతో స్వర్ణాంధ్ర విజన్ – కీలక ప్రగతి సూచికలు (కేపీఐ) పై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థూల ఉత్పత్తి (జీడీడీపీ), స్థూల విలువ జోడింపు (జీవీఏ) పెంపు లక్ష్యాలకు అనుగుణంగా శాఖల వారీగా నిర్దేశించుకున్న లక్ష్యాల సాధనకు అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది సమష్టిగా, సమన్వయంతో పనిచేయాల న్నారు. ఈ సూచికల్లో ప్రగతి మొత్తం జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని వివరిం చారు. ప్రగతి సూచికల్లో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. 30 శాఖలకు సంబంధించి 523 కీలక ప్రగతి సూచికలు ఉన్నాయని. మార్కెటింగ్‌కు సంబంధించి రెండు సూచికలు అయిన మార్కెట్ ఫీజు, ఈ–నామ్ వాణిజ్య విలువ పెంపుపై దృష్టిసారించాల్సిన అవసరముందన్నారు. అదేవిధంగా గ్రౌండ్ వాటర్ డిపార్టుమెంట్‌కు సంబంధించిన సూచికలపై మాట్లాడుతూ మనిషి మనుగడకు, ఆర్థికాభి వృద్ధికి నీటి వనరుల పరిరక్షణ కీలకమని ఈ నేపథ్యంలో భూగర్భ జలాలపెంపుపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, విచ్చలవిడి వినియోగానికి కళ్లెం వేయాల్సిన అవసరముందన్నా రు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఆయకట్టు స్థిరీకరణతో పాటు నీటిని పొదుపుగా వినియోగించుకుం టూ అధిక ఆదాయం వచ్చే పంటలు దిశగా ప్రోత్సహించాల్సి న అవసరముందన్నారు. భూగర్భజల శాఖకు సంబంధిం చి రెండు, నీటి వనరుల నిర్వహణకు సంబంధించి అయిదు సూచికలు ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించే వ్యవస్థలపై పటిష్ట పర్యవేక్షణ అవసరమని, మార్గదర్శకాలకు అనుగుణంగా నీటి వనరుల (వాటర్ సోర్సుల) వద్ద ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గ్రామీణ పేదరిక నిర్మూలనకు సంబంధించి స్వయం సహాయక సంఘాలకు సకాలంలో బ్యాంకు రుణాలు మంజూరయ్యేలా చూడాలని, ఆ రుణాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థిక సాధికారత దిశగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి శాఖా నిర్దేశించిన గడువులోగా ప్రగతి సూచికల్లో సాధించిన పురోగతిని స్వర్ణాంధ్ర వెబ్‌సైట్లో అప్‌లోడ్ చేయాల్సిన అవసర ముందని కలెక్టర్ లక్ష్మీశ సూచిం చారు. సమావేశంలో సీపీవో వై.శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, మార్కెటింగ్ ఏడీ రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట, నందిగామ నియోజకవర్గంలోని 17 వేల ఎకరాలకు సాగునీరు అందించే వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం పరిశీలన

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఉమ్మడి కృష్ణాజిల్లా కె డి సి సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), ఏపీ ఐడీసీ చైర్మన్ లీలా కృష్ణతో కలిసి పరిశీలించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ.





గత ఐదేళ్ల వైకాపా పాలనలో ఎత్తిపోతల పథకం మోటార్ల మరమ్మతులకు నిధులు కేటాయించకపోవడం వలన మూలన పడింది. ఈ పరిస్థితు ల్లో కూటమి ప్రభుత్వం రాగానే ఎత్తిపోతల పథకం మోటార్లు మరమత్తులకు సీఎం చంద్రబాబు నాయుడు రూ.15 కోట్లు మంజూరు చేశారు. నిధులు విడుదల అయ్యేలోపు కనీసం ఒక్క మోటార్ కైనా మరమ్మత్తులు చేసేందుకు చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ పరిస్థితుల్లో అధికారులతో కలిసి ప్రజాప్రతినిధులు ఈరోజు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించడం జరిగినది. అనంతరం రైతులతో మాట్లాడ టం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తుల కు తన ఎంపీ నిధుల నుంచి 30 లక్షల రూపాయలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలియజేశా రు. ఈ నిధులతో ఒక మోటారు మరమ్మతులు చేసి ఈ ఖరీఫ్ కు సాగునీరిందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధం గా సీఎం ఇచ్చిన హామీ మేరకు 15 కోట్ల రూపాయలు వెంటనే మంజూరు చేసేందుకు ప్రతిపాద నలు ప్రభుత్వానికి పంపుతామ ని చెప్పారు. అదేవిధంగా జగ్గయ్యపేట వద్ద కృష్ణా నదిపై 400 కోట్ల రూపాయలతో వేదాద్రి స్కీమును ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం జీవో జారీ చేసిందని వెల్లడించారు. ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ వేదాద్రి ఎత్తిపోతల పథకం మరమ్మతులకు ఎం.పి నిధుల నుంచి రూ.30 లక్షలు నిధులు మంజూరుకు ఎంపీ కేశినేని శివనాథ్ హామీ ఇవటం పై సంతోషం వ్యక్తంచేశారు. పూర్తి స్థాయి మర్మతులకు ప్రభుత్వం రూ 15 కోట్లు మంజూరుకు తిరిగి ప్రతిపాదను పంపుతున్న ట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేస్తారాని అన్నారు. ఈ ఖరీఫ్ లో సాగు నీరు అందించే అవకాశం ఉందని చెప్పారు.

# బాబు సూరిటీ-మోసం గ్యారంటీ

## వీరులపాడు మండల విస్తృతస్థాయి సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
పెద్దాపురం గ్రామంలో పార్టీ నాయకులు కోటేరు ముత్తారెడ్డి నివాసంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమైన మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అమలు సాధ్యంకా నీ హామీలివటం అధికారం లోకి వచ్చిన తరువాత విస్మరించటం ముఖ్యమంత్రి చంద్రబాబు కు వెన్నెతో పెట్టిన విద్యని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరాలను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలన్నారు. ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం మోసాలను అర్థమయ్యేలా వివరించాలని తెలిపారు. కూటమిని నమ్మి మోసపోయిన ప్రజలు ఎన్నికల కు ముందు కూటమి పార్టీలు ఇచ్చిన హామీలను నమ్మి ప్రజల పూర్తిగా మోసపోయారని జగన్మోహన్ రావు తెలిపారు ఏడాది కాలంగా ప్రజలకు చేసిందేమీ లేకపోయినా సుపరిపాలన – తొలి అడుగు అంటూ ప్రజలను మరోసారి ఏ మార్చే యత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అదిగో చేస్తున్న ఇదిగో ఇస్తున్నామంటూ అసత్య ప్రచారాలు చేయటం తప్ప ఒక పథకాన్ని కూడా సమర్థవంతం గా అందించిన దాఖలాలు లేవని చెప్పారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహా న్ రెడ్డి



అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తే కూటమి ప్రభుత్వ%శీ% మాత్రం ఇచ్చే అరకొర పథకాలను షారుతులు విధించి అనర్హులంటూ లబ్ధిదారులను కుదిస్తుందని తెలిపారు. వారి మోసాలను ప్రజలు గమనిస్తు న్నారని రానున్న కాలంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచ్లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ లో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్ పరిసరాలను పరిశుభ్రం చేసిన సాయిధ బలగాల అధికారులు, సిబ్బంది

**నంద్యాల క్రైం, జులై 19, (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రతీ మూడవ శనివారం "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్" కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు శనివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలో, జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో "స్వచ్ఛ్ ఆంధ్ర- స్వచ్ఛ్ దివస్"కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది పాల్గొని హెడ్ క్వార్టర్ నందు గల జిల్లా కార్యాలయ పరిసరాలు,మోటర్ వెహికల్ విభాగం, రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు, ఆయుధ విభాగం, కాన్ఫరెన్స్ హాల్ పరిసరాలు, డి.సి.ఆర్.బి, స్పెషల్ బ్రాంచ్, పాస్పోర్ట్ కార్యాలయం, సైబర్ క్రైమ్ కార్యాలయం ఇలా అన్ని విభాగాల నందు గల సిబ్బంది ఈ స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొని పరిసరాలను పరిశుభ్రం



చేశారు. పారలు, గుణపం చేతపట్టి పిచ్చి మొక్కలను తొలగించారు. చిన్న చిన్న గుంతలు పూడ్చారు. మన ఇల్లు లాగానే మన కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ను పరిశుభ్రపరచడంలో సహాయ పడుతుందని నమ్ముతూ, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడం కొరకు తమ వంతు సహకారాన్ని అందిస్తామని, నేటి నుండి నాతోటి వారికి స్వచ్ఛతపై



అవగాహన కల్పించదానికి కృషి చేస్తామని పోలీస్ అధికారులు తెలియజేశారు.

## శక్తి యాప్, సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే నేరాల గురించి

# విద్యార్థులకు అవగాహన

### స్కూళ్లు, కాలేజీల పరిసరాలలో ఈవ్ టీజింగ్ పై డ్రోన్ కెమెరాలతో నిఘా



**నంద్యాల క్రైం, జులై 19, (రిపబ్లిక్ న్యూస్):** ఆళ్లగడ్డ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కోటకందుకూరు గ్రామంలోని కస్తూరిబా స్కూల్ నందు శనివారం సబ్ ఇన్స్పెక్టర్ నగీన, కొలిమిగుండ్ల కస్తూరిబా స్కూల్ నందు సబ్ ఇన్స్పెక్టర్, శక్తి టీం వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు సైబర్ క్రైమ్, శక్తి యాప్, రోడ్డు ప్రమాదాలు, చిన్నారులు మహిళలపై జరిగే అఘాయిత్యాలు మొదలగు వాటి గురించి అవగాహన కల్పించడం జరిగింది. మహిళల భద్రత కోసం ప్రభుత్వం ప్రారంభించిన శక్తి యాప్ అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగపడుతుందని, ప్రమాదకర పరిస్థితుల్లో యాప్ ద్వారా పోలీసులకు సమాచారం చేరవేయడం, కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు, అత్యవసర సేవలు అందించేందుకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతుందని, కావున"ప్రతీ యువతి, మహిళా శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలియజేస్తూ శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. స్కూల్, కాలేజీ లలో శక్తి వారియర్ గ్రూప్ లను ఏర్పాటు చేయాలని, గ్రూప్ యొక్క ప్రత్యేకతలను వివరించారు. సైబర్ నేరాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయని,వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రాములో అపరిచుతులతో చాటింగ్ చేయవద్దని, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారన్నారు.అనవసర లింక్‌లను, అప్లికేషను లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు గురించి వివరించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలని లేదా సైబర్ క్రైం వెబ్ సైట్లో నమోదు చేసుకోవాలన్నారు.పై సమాచారం ఇంటి వద్ద ఉన్న మీ పెద్దవారికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ అవగాహన కార్యక్రమం నందు ఆళ్లగడ్డ శక్తి టీం పోలీసులు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, శక్తి యాప్ గురించి, చైల్డ్ మ్యరేజెస్, రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా వివిధ స్కూలు కళాశాలల వద్ద ఈవ్ టీజింగ్ నియంత్రణ కొరకు గస్తీని ఏర్పాటు చేయడంతో పాటు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



**మహానంది, జులై19, (రిపబ్లిక్ న్యూస్):**
అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని , సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నంద్యాల రూరల్ సీఐ శ్రీనివాసులు రెడ్డి సూచించారు. మహానంది ఎస్ఐ రామ్మోహన్ రెడ్డితో కలిసి సీతారామపురం గ్రామంలో శనివారం పర్యటించారు. గ్రామాల్లో ఏవైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎవరికి వారు వ్యక్తిగతంగా నిబంధనలు ఉల్లంఘించి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే తీవ్రమైన చర్యలు ఉంటాయన్నారు. మద్యం, గంజాయి వాడకం ద్వారా కలిగే అనారోగ్యాల గురించి ప్రజలకు వివరించారు.



# యస్ ఏ యస్ ఏ (స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర) ప్లాస్టిక్ పొల్యూషన్ పై అవగాహన ర్యాలీ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
యస్ ఏ యస్ ఏ (స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర) – Ending Plastic Pollution కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఆఫీసు నుండి గాంధీ సెంటర్ వరకు ప్లాస్టిక్ పొల్యూషన్ పై అవగాహ న ర్యాలీ కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ క్రిష్ణ కుమారి మున్సిప ల్ కమీషనర్ జి.లోవరాజు ముఖ్య అతిథులుగా పాల్గొన డం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మునిసిపల్ చైర్ పర్సన్ కమీషనర్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలుగుతున్న నష్టాలను గురించి ప్లాస్టిక్ ఆల్టర్నేటివ్స్ వినియోగం పెంచాలని తెలిపారు. అంతే కాకుండా ప్లాస్టిక్ వినియోగానికి స్వస్థ పలికి పకృతిని కాపాడాల ని భవిష్యత్తు, భావితరాలకు ప్లాస్టిక్ రహిత సమాజాన్ని అందించాలని స్లోగాన్స్ ఇచ్చారు. అనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ సందర్భంగా ప్లాస్టిక్ ఆల్టర్నేటివ్స్ పై అవగాహన కల్పించేందుకు మున్సిపల్ ఆఫీసు నందు ప్లాస్టిక్ ఆల్టర్నేటివ్స్ బ్యాన్ చేసిన సింగిల్ యూస్ ప్లాస్టిక్ ఐటమ్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగినది. అలాగే స్ట్రీట్ వెండర్లకు, ఫ్రూట్ జ్యూస్ షాపుల యజమానులకు ఇతర వ్యాపార దారులకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ ఆల్టర్నేటివ్ ఐటమ్స్ ను వారికి ప్రోత్సాహకంగా అందించడం జరిగింది. అంతే కాకుండా శ్రీవిద్య స్కూల్ నందు ప్లాస్టిక్ పొల్యూషన్ పై వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగింది.




# లయన్స్ క్లబ్ వారిచే ఉచిత గుండె వైద్య శిబిరం





**శాంతిపురం (రిపబ్లిక్ న్యూస్ జూలై 19)**
కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం నందు ఈ దినము ( 19/7/25) శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ శాంతిపురం సర్వింగ్ హాండ్స్ వారిచే నందిగాం కళ్యాణ మండపము నందు గొప్ప ఉచిత గుండె వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది ఇప్పుడు ఉన్న కాలంలో వయసుకు సంబంధం లేకుండా గుండె జబ్బులు అనేవి వస్తూనే ఉన్నాయి ధనికులైతే పెద్దపెద్ద హాస్పిటల్ లో మంచి మంచి ట్రీట్మెంట్లు తీసుకుంటూ వారి ఆరోగ్యాలను కాపాడుకుంటున్నాను కానీ పేదవాడి పరిస్థితిని దగ్గరుండి చూసిన లయన్స్ కప్ టీం ఒక గొప్ప నిర్ణయం తీసుకొని ప్రతి పేదవాడికి గొప్ప వైద్యం అందే విధంగా చూసేందుకు బెంగళూరు నందు గొప్ప ఆస్పిటల్ వైదేహి హాస్పిటల్ సూపర్ స్పెషాలిటీ వారిచే సంప్రదింపులు జరిపి ఉచిత గుండె వైద్య శిబిరము ప్రారంభించడం జరిగింది. ఈ శిబిరముకు బాధితులు తండోపతండాలుగా వచ్చి వారి యొక్క ఆరోగ్యాన్ని పరిశీలించుకోవడం జరిగింది వారికి భోజనం వసతి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది వచ్చిన వారు ఇలాంటి గొప్ప కార్యక్రమం చేసినటువంటి ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా వారు ఆశీర్వదించినారు ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా రాళ్ళబుదుగురు %ా ×% నరేష్ గారు విచ్చేశారు ఈ కార్యక్రమంజరగడానికి ముఖ్యులు . లైన్స్ క్లబ్ సభ్యులు ఉదయ్ కుమార్. జనార్దన్ రెడ్డి (జెని). డాక్టర్ మురుగేష్. చంద్ర. రాజేంద్ర. ఆంజనేయ రెడ్డి .మురుగేష్. బాబు. చాలామంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం



**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 19,(రిపబ్లిక్ న్యూస్)** నన్నూరు గ్రామంలో సుపరిపాలన లో భాగంగా తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేసి వివరిస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్, పాణ్యం వాణిజ్య విభాగంఅధ్యక్షుడు నాగిరెడ్డి ,టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం ధ్వంసం చేసిన పోలీసులు

## మద్య విలువ దాదాపుగా మూడు లక్షల వరకు విలువ చేయొచ్చని అంచనా






**దేవనకొండ జూలై 19 (రిపబ్లిక్ న్యూస్) :** కర్నూలు జిల్లా దేవనకొండ మండలం లో దాదాపుగా రెండు సంవత్సరాలు నుంచి పట్టుబడ్డ అక్రమ మద్యంను పోలీస్ యంత్రాంగం టర్నింగ్ పరిసర ప్రాంతమైన తాయమ్మ గుడి దగ్గర ఒక్కసారిగా పేర్చి ట్రాక్టర్ల సహాయంతో మద్యం ధ్వంసం చేశారు ఈ కార్యక్రమంలోఎక్సైజ్ డిఎస్పి రామకృష్ణారెడ్డి సిఐ వంశీనాథ్ లు ఉన్నారు

## రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా విస్తృత అవగాహన కార్యక్రమాల నిర్వహణ

**నంద్యాల క్రైం, జులై 19, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణ కేంద్రంలోని రామ్నాథ్ థియేటర్ , శ్రీనివాస్ సెంటర్ మొదలగు ప్రాంతాలలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున గుప్తా ఆధ్వర్యంలో శనివారం రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, పరిమితికి మించి వాహనాలలో ప్రజలను లేదా ఇతర సరుకులను రవాణా చేయరాదని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలపాలు అవ్వడమే కాకుండా చనిపోయే ప్రమాదం ఉంది. తద్వారా మీరు మీ కుటుంబం నష్టపోవడమే కాకుండా ఇతర కుటుంబాల వారిని కూడా తీరని నష్టం లోటు ఏర్పడే అవకాశం ఉంది. కావున వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాటు పెంచడం, ప్రమాదాలు తగ్గించడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.



## హాస్పిటల్స్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
### -మున్సిపల్ కమిషనర్ మోహన్




**మెట్టుపల్లి:-జులై 19:-(రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా మెట్టుపల్లి లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ జనసంచార ప్రదేశాలైన గవర్నమెంట్ హాస్పిటల్ మరియు ప్రైవేట్ హాస్పిటల్స్ లో వెలువడుతున్న 100 కేజీల పైన చెత్తను తీసుకోవటాన్ని పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని జనసంచార ప్రదేశాలైన గవర్నమెంట్ హాస్పిటల్ మరియు ప్రైవేట్ హాస్పిటల్ లో 100 కేజీల పైన చెత్త సేకరించడాన్ని పరిశీలించడం జరిగిందని గవర్నమెంట్ హాస్పిటల్ లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరిగిందని అక్కడ వెలువడిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా లిఫ్ట్ చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందని తెలిపినారు హాస్పిటల్స్, లోపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు పట్టణంలోని జనసరించార ప్రదేశాలైన పాత బస్టాండ్,బస్ డిపో ఏరియా, కూరగాయల మార్కెట్ క్లీనింగ్ చేసి ప్రతిరోజు చెత్త లిఫ్ట్ చేయడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ ఎండి నిజాం అశోక్ పారిశుద్ధ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజస్థాని మహిళ మండలి ఆధ్వర్యంలో శివ మహాపురాణం
### ఆకర్షింపచేసిన మదన్ మోహన్ స్వామీజీ ప్రవచనాలు శోభాయామానంగా స్వామి రథయాత్ర





**తాండూరు, జూలై (రిపబ్లిక్ న్యూస్)** తాండూరు రాజస్థాని మహిళ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన శివ మహాపురాణం వైభవంగా నిర్వహించారు. శుక్రవారం రాజస్థాని మహిళ మండలి ఆధ్వర్యంలో వారి ఆచారం ప్రకారం శ్రావణమాసంను పురస్కరించుకుని 5 రోజుల పాటు శివ మహాపురాణం ఆధ్యాత్మిక కార్యక్రమాలను పట్టణంలోని గగ్రానీ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. మొదటి రోజు జైపూర్ నుంచి ప్రముఖ పండితులు మదన్ మోహన్ స్వామిజీ రావడం తో ఆయనను ప్రత్యేక శోభాయాత్రగా కళాశాలతో స్వాగతం పలికారు. బాలాజీ మందిర్ నుంచి గగ్రాని గార్డెన్ వరకు ఈ శోభాయాత్రను నిర్వహించారు అనంతరం గగ్రాని గార్డెన్లో శివ మహాపురాణాన్ని మదన్మోహన్ స్వామిజీ ప్రారంభించి ప్రవచనాలను వినిపించారు. ఈ ప్రవచనాలకు మహిళలు, భక్తులు ఆసక్తిగా విన్నారు. శివునికి మహిమలను కూడా వినిపించారు. ఇలా ఐదు రోజులపాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు . ఈ కార్యక్రమంలో మహిళ మండలి అధ్యక్షురాలు కిరణ్ మన్మోహన్ సార్దా, కార్యదర్శి వర్షా కైలాస్ సార్దా, కోశాధికారి కల్పన ఆనంద్ రాఠీ, కార్యక్రమ ఆర్థిక సహాయకులు, ముఖ్య నిర్వాహకులు రాంబగస్ బంకట్ లాల్ సోని, మురళీధర్ గగ్రాని, రాజేష్ సోని కుటుంబ సభ్యులు, సమాజం పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందే...!
### ..110 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
### ... పదేళ్ల తర్వాత రేషన్ కార్డులు, ఇండ్ల మంజూరు ...మాజీ మంత్రి జీవన్ రెడ్డి




**రాయికల్. జూలై 19.( రిపబ్లిక్ న్యూస్)** కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నుండి రాష్ట్ర ప్రజల అభిప్రాయాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అమలు చేసిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని వర్తక సంఘంలో 110 మందికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారం చేపట్టిన గడిచిన 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు, ఇళ్లను ఇవ్వలేదని పేర్కొన్నారు. 18 ఏళ్ల కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను, ఉచిత బస్సు, ఉచిత విద్యుత్తు, సన్నబియ్యం వంటి మహోన్నత కార్యక్రమాలను అమలు చేసిందన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టేందుకు కష్టపడ్డ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ,యూత్ పట్టణ అధ్యక్షులు బత్తిని నాగరాజు,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,షాకీర్,మున్ను,కడకుంట్ల నరేష్,రాకేష్ నాయక్,రాజీవ్, అశోక్,రాంకీ,రాజారెడ్డి,మసుద్, కట్ల నర్సయ్య, వాసం దిలీప్, మచ్చ శేఖర్, సంతోష్ , జనార్ధన్, సందేలరాజేష్, గణేష్, సాయి,శివ,రాజేష్,రాజారెడ్డి,నవీన్,షాబీర్,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ఆదిలాబాద్ జిల్లా సిరికొండ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** సిరికొండ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన షేక్ సమాద్ కుటుంబ సభ్యులను బోథ్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిరికొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం.కోటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుర్క. జంగు బాపు, జాదవ్. ప్రకాష్, మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, ఎక్స్ ఎంపీటీసీ బగునురే. మాధవ్ పటేల్,ప్రధాన కార్యదర్శి బొడ్డు. నవీన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రంజాన్,చౌహాన్. కిషన్ పటేల్, రషీద్, కంచం. లక్ష్మణ్, జింక. మల్లేష్, బొడ్డు. దత్తు, అశోక్, ఫరూక్, ఆఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న సిరికొండ మండలం బంద్ కు పిలుపు




**ఆదిలాబాద్ జిల్లా సిరికొండ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** సిరికొండ మండలం కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జివో నెం. 49ను. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూఈనెల 21, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్ ను విజయవంతం చేయలని ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, చిరు వ్యాపారులకు, వాణిజ్య వర్తక వ్యాపారులకు, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీ యాజమాన్యలకు,ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి చేసారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరికొండ మండలం బంద్ ను విజయవంతం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కొ%శీ%రం యాదవ్ రావు. తొడసం అమృత రావు. రిమ్మ రాయ్ సెంటర్ సర్మేడి పెందూర్ అనీల్ కుమార్ మాజి సర్పంచ్ రిమ్మ కొట్నక్ పండు కొమరం భీమ్ మండల అధ్యక్షులుపెందూర్ భగవంతు రావు, లచ్చు రామ్, పోచంపల్లి సర్పంచ్ మాజి మహదు పెందూరు మహేందర్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు

## బీసీ గురుకులాలలో సీట్లు పెంచాలి
### బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలి -జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్







**తాండూరు జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)** బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలో సీట్లు పెంచాలని వేల సంఖ్యలో విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్ల కోసం ఎదురు చూస్తుంటే కేవలం వందల సంఖ్యలో మాత్రం విద్యార్థులు సీట్లు దొరుకుతున్నాయని అందుకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల్లో సీట్లు పెంచాలని జాతీయ బీసీ కార్యవర్గ సభ్యులు తాండూర్ నియోజకవర్గం కన్వీనర్ కందుకూరి రాజ్ కుమార్ డిమాండ్ చేశారుశనివారం మధ్యాహ్నం హైదరాబాద్ రోడ్డు లో గల మహాత్మ జ్యోతిబాపూలే బీసీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్ కుమార్ ఇతర బీసీ నేతలతో కలిసి సందర్శించారు పాఠశాలల్లో నెలకొన్న పరిస్థితులను పరిశీలించి పాఠశాల వసతి,భవనాలు సీట్ల పరిమితి వంటి అంశాలపై ఆందోళన వ్యక్తం చేశారు బీసీ విద్యార్థులకు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో 50 శాతం సీట్లు పెంచాలని అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల కోసం సొంత భవనాలను నిర్మించాలని ప్రభుత్వానికి కోరారు రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సరియైన సదుపాయాలు లేవని వెంటనే సంబంధిత బిల్డింగ్ ఓనర్స్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని విద్యార్థులకు తినడానికి సరియైన వసతులు లేక గ్రౌండ్లో కూర్చుని తింటున్నారని అందుకు వారికి డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని భవనం రెండో అంతస్తులు రేకుల షెడ్ ఉండడం ద్వారా వర్షాకాలం విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిని సరి చేసే బాధ్యతను ప్రభుత్వ ఉన్నత అధికారులు తీసుకోవాలని కోరారుబీసీ రెసిడెన్షియల్ పాఠశాల సందర్శించిన వారిలో బీసీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ సుకుర్ జిల్లా బీసీ నాయకులు గడ్డం వెంకటేష్ యాలాల మండల బిసి అధ్యక్షులు లక్ష్మణ చారి పెద్దముల్ మండల బిసి యువజన సంఘం అధ్యక్షులు నవీన్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బసవరాజ్ బిసి యువ నాయకులు రాజు గౌడ్ వివేక్ మరియు ప్రిన్సిపాల్ నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు

## స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించే కార్య క్రమము



**ఆదిలాబాద్ జిల్లా న్యూస్ బ్యూరో ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** సనాతన ధర్మ సేవా సమితి నారాయణ మహరాజ్ మాదాపూర్ నేతృత్వంలో ఇచ్చోడ మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్ వసతి దగ్గరలో దుబారపేట్ గ్రామానికి వెళ్లి మార్గంలోఉన్న స్మశాన వాటికలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను స్వచ్ఛ భారత్ అభియాన్ లో భాగంగా శుక్రవారం ఉదయం ఏడు గంటలకు మండల కేంద్రానికి చెందిన వ్యాపారవేత్తలు విద్యావంతులు అందరూ మీ అమూల్యమైనటువంటి సమయాన్ని ఈ ఒక మహోత్తర మంచి సామాజిక కార్యక్రమంలో పాల్గొనడానికి ఇది ఒక మంచి అవకాశమని సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు అన్నారు. ప్రతి ఒక్క వ్యక్తి మీకు ఎంత సమయం దొరుకుతే అంత సమయం ఈ కార్యక్రమంలో పాల్గొని మీయొక్క సహాయ సహకారాలు అందించాలని సనాతన ధర్మ సేవా సమితి వారు కోరారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు,
## మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి
### సంగారెడ్డి జిల్లా ఎంఆర్ పిఎస్ నాయకులు . ఈనెల 28న సంగారెడ్డికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక
### వికలాంగుల , వృద్ధుల ,వితంతువుల పెన్షన్ల పెంపు కై మరో పోరాటానికి సిద్ధం కండి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డిజిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వి ఎస్ రాజు మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మరియు రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు,%ుూా% రాజు మాదిగ ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు వృద్ధులు, వితంతువులకు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని వికలాంగులకు 6000, వృద్ధులకు 4000, వితంతువులకు 4000, కండరాల క్షీణితతో నడవలేని పరిస్థితిలో ఉన్న వారికి 15000, హెచ్ఐవి బాధితులకు,గీత కార్మికులకు ప్రభుత్వం మేనిఫెస్టోలు ఇచ్చిన హామీ నిలబెట్టుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు, రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాది గారు 28న సంగారెడ్డికి జిల్లా సన్నాక సదస్సుకు విచ్చేయుచున్నారు కావున జిల్లాలో ఉన్న వికలాంగులు వృద్ధులు వితంతువులు హెచ్ఐవి బాధితులు గీతా కార్మికులు కండరాల క్షీణితతోఉన్న బాధితులు జిల్లా సన్నాక సదస్సుకు భారీగా తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ %వీ=ూా% జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి. పెద్ద గీత మాదిగ ఎమ్మెస్ రాష్ట్ర నాయకులు, రామ్ చందర్ మాదిగ ఏం ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, సదకుల కృష్ణ మాదిగ ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు ఫోట్టోల్ల వెంకటేష్ మాదిగ పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్,తుమ్మల యాదగిరి వీహెచ్పీఎస్ సంగారెడ్డి డివిజన్ ఇన్చార్జి,నల్లోల్ల ప్రవీణ్ కుమార్,ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లెపల్లి శ్రీకాంత్ మాదిగఎమ్మార్పీఎస్ సంగారెడ్డి టౌన్ ఇంచార్జ్,కొంగేరి కృష్ణ మాదిగ, నటరాజ్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ ,మెల్లి నవీన్ మాదిగ మోహన్ మాదిగ ప్రమోద్ మాదిగ జంగం రాములు మాదిగముక్కెర లింగం మాదిగరవికుమార్ మాదిగ రాములు మాదిగజంగం నవీన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు భోజన ప్లేట్ల పంపిణీ.




**యాలాల జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)**యాలాల్ మండలంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో గల బ్యాంక్ ఆఫ్ బరోడా బ్రాంచ్ మేనేజర్ అరవింద్ కుమార్ నేతృత్వంలో శనివారం యూపీఎస్ చెన్నారం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ భోజన ప్లేట్ల పంపిణీ చేయడం జరిగింది. సి.ఎస్.ఆర్ లో భాగంగా పాఠశాల విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ చేయడం జరిగిందని మేనేజర్ అరవింద్ కుమార్ తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని ఆకాంక్షించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి శివకుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్లు పంపిణీ చేసినందుకు బ్యాంక్ ఆఫ్ బరోడా మేనేజర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇలా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు కావలసిన సౌకర్యాలు అందిస్తున్నటువంటి బ్యాంకు సిబ్బందిని అభినందిస్తూ శాలువా,పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి ప్రమీల, శ్రీమతి రాజేశ్వరి, శ్రీ ఎం శంకర్, శ్రీమతి సుమలత, శ్రీమతి వి శాంతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా అండగా ఉంటాం..

## రాష్ట్ర మంత్రి టి.జి భరత్ -అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం సెజ్‌ను సందర్శించిన మంత్రి

**కర్నూలు, ప్రతినిధి జూలై 19 (రిపబ్లిక్ న్యూస్ )**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ప్రత్యేక ఆర్థిక మండలి (లో మంత్రి టీజీ భరత్ పర్యటించారు. ముందుగా , అచ్యుతాపురంలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయంను సందర్శించి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మరియు ఏపీఐఐసీ ప్రధాన కార్యాలయ ఇంజనీరింగ్ విభాగపు సిబ్బందితో, అనకాపల్లి జోన్ యందు ప్రస్తుతం జరుగుచున్న ప్రాజెక్ట్ పనుల పురోగతిని సమీక్షించారు. నక్కపల్లి క్లస్టర్ యందు బల్క్ డ్రగ్ ప్రాజెక్ట్ మరియు ఏ. ఎమ్. ఎన్ ఎస్ ప్రాజెక్టుల పురోగతి గురించి సిబ్బంది మరియు కాంట్రాక్టర్ లతో సమీక్షించారు. అచ్యుతాపురం సెజ్ లో గ్రీన్ హైడ్రోజెన్ ప్రాజెక్ట్ పనుల పురోగతి గురించి సమీక్ష చేశారు. ఏం ఎస్ ఎం ఈ




పార్కుల అభివృద్ధి మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన భూ కేటాయింపుల వివరాలు, సదరు ప్రాజెక్ట్ ల అమలు గురించి సమీక్ష చేశారు. అనంతరం అనకాపల్లి ఇండస్ట్రియల్ జోన్ పారిశ్రామికవేత్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారు ప్రభుత్వం నుండి కోరుతున్న ఉపశమనములు, మరియు వారు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు గురించి చర్చించారు. అనంతరం క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా అచ్యుతాపురం ఏ.ఈ. టి.ఎల్ కేంద్రాన్ని సందర్శించి, ప్రస్తుత వ్యర్థాల నిర్వహణ సామర్థ్యం మరియు వ్యర్థాల నిర్వహణ కెపాసిటీ పెంపు గురించి ఆరా తీశారు. అనంతరం పలు సంస్థలను సందర్శించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటుందన్నారు. అచ్యుతాపురం సెజ్ లోని పారిశ్రామికవేత్తలు తెలియజేసిన సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ వర్క్ చేస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తో ఏడాదిలోనే తొమ్మిదిన్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

# పుణ్యక్షేత్రమైన బుగ్గ రామేశ్వరం అభివృద్ధి చేస్తాం





**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 19, (రిపబ్లిక్ న్యూస్)** ఓర్వకల్లు మండలంలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రం బుగ్గ రామేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు శనివారము మండలంలోని కాల్వబుగ్గలో రామేశ్వర స్వామి ఆలయ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు టీటీడీ బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ పూజా కార్యక్రమం నిర్వహించి పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో పెరుగు పురుషోత్తం రెడ్డి, పాణ్యం వాణిజ్య విభాగం అధ్యక్షులు నాగిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, కాటినేని నారాయణ, నాగరాజు, డి ఈ నాగిరెడ్డి, చంద్ర పెద్ద స్వామి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుంది..

## ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు ప్రతినిధి జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**

అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న బాధితురాలకి తన సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కును ఎంపీ బస్తిపాటి నాగరాజు అందజేశారు... దేవనకొండ మండలం పుల్లపురం గ్రామానికి చెందిన డి.వెంకటేశ్వరమ్మ కు సీఎంఆర్ఎఫ్ కింద వచ్చిన రూ. 1,05,823 విలువ గల చెక్కును పంచలింగాల గ్రామంలోని తన నివాసంలో ఎంపీ బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు . సీఎంఆర్ఎఫ్ కింద డబ్బులు రావడానికి కృషి చేసిన ఎంపీ నాగరాజుకి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుందన్నారు.



# నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు

## యశోద ఆసుపత్రి నిపుణుల ప్రసంగాలు

### . రోబోటిక్ శస్త్ర చికిత్సలతో మెరుగైన ఫలితాలు: ప్రముఖ యురాలజీ సర్జన్ :డాక్టర్ గోపీచంద్.

### క్రమబద్ధమైన ఆహారపు అలవాట్లు మల బద్ధకం దూరంగా ఉంచుతాయి: ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి

**నంద్యాల జూలై 19( రిపబ్లిక్ న్యూస్) :**

భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ సోమాజిగూడ యశోద హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో "యూరాలజీ, జీర్ణాశయ చికిత్సలలో ఆధునిక విధానాలు" అన్న అంశంపై నంద్యాల ప్రాంత వైద్యులకు వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు. సదస్సులో యశోద హాస్పిటల్ సీనియర్ యూరాలజీ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ గోపీచంద్ "రోబోటిక్ శస్త్ర చికిత్స-ప్రయోజనాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ రోబోటిక్ శస్త్ర చికిత్స వలన మూత్రపిండాలు, మూత్రశయం, ప్రోస్టేట్




సదస్సులో ప్రసంగిస్తున్న ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి.

శస్త్ర చికిత్సలలో మరింత మెరుగైన నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గుతుందన్నారు. శస్త్ర చికిత్స నిపుణులు రోబోటిక్ యంత్రాన్ని సమన్వయం చేస్తారన్నారు.

"మల బద్ధకం పై అపోహలు"అన్న అంశంపై యశోద ఆసుపత్రి ప్రముఖ జీర్ణాశయ వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర రెడ్డి మాట్లాడుతూ క్రమబద్ధమైన ఆహారపు అలవాటు, ఆహారంలో తగిన మోతాదులో పీచుపదార్థాలు వాడడం ద్వారా మల బద్ధకం లేకుండా చూసుకోవచ్చు అన్నారు. మలబద్ధకం సమస్య ఎక్కువ కాలం కొనసాగినప్పుడు జీర్ణాశయ వ్యాధి నిపుణులను సంప్రదించడం అవసరమన్నారు.

వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు.

ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, వెల్ఫేర్ స్కీమ్ వైస్ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, ఎగ్జిక్యూటివ్ ప్రతినిధి అక్బర్,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.

# టిడిపి పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుంది





**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 19, (రిపబ్లిక్ న్యూస్)** శనివారం నాడు కాలువబుగ్గ గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త నాగ తిరుపతయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం తో శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ మీకు అండగా ఉంటుందని చెప్పారు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు టిటిడి బోర్డు సభ్యులు మల్లెల రాజశేఖర్ హామీ ఇచ్చారు, మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# హలో విద్యార్థి చలో విజయవాడ

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 25 తేదీన ధర్నా చౌక్ లో మహాధర్నా

**నంద్యాల జూలై 19 (రిపబ్లిక్ న్యూస్) :**

రాష్ట్ర వ్యాప్తంగా కేజీ నుంచి పీజీ వరకు విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జూలై 25 న విజయవాడలో ధర్నా చౌక్ జరగబోయే మహాధర్నా జయప్రదం చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్యూ) జిల్లా ఉపాధ్యక్షుడు షైక్.షాహీద్తెలిపారు. నంద్యాల పట్టణంలోని పి డి ఎస్ యు 25వ తేదీన మహాధర్నా గోడ పత్రికలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయిందని, కానీ విద్యా రంగ సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. రాష్ట్రంలో పాఠశాల విలీన ప్రక్రియ వలన వేలాది పాఠశాలలు మూతపడుతున్నాయని తెలియజేశారువిద్యారంగాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని. విద్యారంగంలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కార్పొరేటు ప్రైవేటు విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు) డిమాండ్ చేశారు. కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల





తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం, స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు రూ. 6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, అదనపు బకాయి పడిపోయింది అని తెలియజేశారు. జీవో 77 వల్ల పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కేజీ నుంచి పీజీ వరకు విద్యకు దూరము అవుతున్నారని తెలియజేశారు. 2024-25లో తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు . నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు తక్షణమే అమలు చేయాలి డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఖాళీగా ఉన్న వార్డెన్,కుక్, కమాటి, వాచ్మెన్ పోస్టులను భర్తీ చేయాలని వారు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ చార్జీలు పెరగకపోవడం వంటి సమస్యల పరిష్కారానికి జూలై 25న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నంద్యాల పట్టణ నాయకులు ధను,వినయ్, హరి,కిరణ్,వంశీ,నాయక్,వసీం,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్

## జిల్లాలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం చేపట్టిన పోలీసులు.





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 19)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర’ కార్యక్రమం కార్యక్రమం నిర్వహిస్తుంది. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని , పర్యావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఈ రోజు మనం తీసుకునే చర్యలు రేపటి తరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని సబ్ డివిజన్ లు, పోలీసు హెడ్ క్వార్టర్స్ , సర్కిల్ పోలీస్ స్టేషనులు , పోలీస్ స్టేషన్లలో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .పోలీసు స్టేషన్ లోపల , ఆవరణలలోనూ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ స్థాయి అధికారులు , సిఐలు, ఎస్సైలు , సిబ్బంది పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం.. మానవ మనుగడకే ముప్పు

## - జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్

**బండి ఆత్మకూరు, జులై 19, (రిపబ్లిక్ న్యూస్):-**




ప్లాస్టిక్ వాడకం వల్ల మానవ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయన శనివారం మండల కేంద్రం బండి ఆత్మకూరులో పర్యటించారు. స్థానిక బస్టాండ్ ఆవరణ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు వివిధ శాఖల అధికారులు, ప్రజలతో కలిసి ర్యాలీ చేశారు. అనంతరం ఆయన ప్రజలకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. అందుకనుగుణంగా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం మనం వాడుతున్న ప్లాస్టిక్ వస్తువులు భూమిలో కలిసిపోయే పరిస్థితి లేదన్నారు. ఇవి యేళ్ల తరబడి నిల్వ ఉండడంతో భూమి కలుషితమయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. దీనివల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంభవించి భావితరాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని జాయింట్ కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ క్రమంలో స్థానిక బస్టాండ్ సమీపాన నివసిస్తున్న స్థానిక మహిళలు తమ కాలనీలో డ్రైనేజీ ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్కు మొరపెట్టుకున్నారు. కొద్దిపాటి వర్షం కురిసిన ఇళ్ళ ముందు నీళ్లు నిలువ ఉండి దుర్వాసన వెదజల్లుతున్నాయని ఈ విషయంపై అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకునే నాధుడే లేదని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జెసి ఆదేశాలతో ఎంపీడీవో రామకృష్ణవేని పంచాయతీ సెక్రెటరీతో కలిసి నీరు నిల్వ ఉన్న ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మావతి, డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్, ఆర్ ఐ నరసింహులు, స్థానిక టిడిపి నాయకులు నందిపాటి నరసింహారెడ్డి, లక్ష్మీ రెడ్డి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగు.. ఈక్రాప్ తప్పనిసరి

## - ఏవో పవన్ కుమార్

**బండి ఆత్మకూరు, జులై 19, (రిపబ్లిక్ న్యూస్):-** రైతులు సాగుచేసిన పంటలను ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సూచించారు. శనివారం ఆయన మండలంలోని భోజనం గ్రామంలో ఈ పంట నమోదును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పంటలు వేసిన రైతులందరూ పంట నమోదు చేయించుకోవాలన్నారు. దీంతో ప్రభుత్వం అందించే రాయితీ పథకాలకు అర్హులవుతారని



ఈ పంట నమోదు తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్

చెప్పారు. పంటల మార్పిడి వల్ల రైతులకు దిగుబడి పెరిగి ఆర్థికంగా లాభాలు పెరుగుతాయని సూచించారు. ఏదైనా విత్తనం వేసే ముందు విత్తన శుద్ధి చేసుకుంటే నేల ద్వారా వ్యాపించే తెగుళ్లను అరికట్టవచ్చని చెప్పారు. వరి పంట సాగులో సూడోమోనాస్, బయో ఫస్టిసైడ్ పిచికారి చేసుకోవడం వల్ల నెల రోజుల నుంచి సంక్రమించే తెగుళ్లు 20 నుంచి 30 రోజుల పాటు తగ్గించుకోవచ్చని తెలిపారు. అనంతరం ఆయన క్షేత్రస్థాయిలో ఈ పంట నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ నాయకులు రామకృష్ణ, అంజలి, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వ్యాక్సినేషన్ ప్రక్రియ



వ్యాక్సినేషన్ చేస్తున్న పశువైద్యాధికారి డాక్టర్ జోష్ణ

**బండి ఆత్మకూరు, జూలై 19, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రాణాంతకమైన లంపి స్కిన్ వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. శనివారం పార్నపల్లి పశువైద్యాధికారిని డాక్టర్ జోష్ణ అదే గ్రామంలో పశు వులకు లంపి స్కిన్ వ్యాక్సినేషన్ చేశారు. లంపి స్కిన్ వ్యాధి ప్రాణాంతకమైనదని పాడి రైతులు నిర్లక్ష్యం చేయకుండా తమ వద్ద ఉన్న తెల్ల పశువులకు తప్పకుండా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ



**రాయికల్. జూలై 19.( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని మూటపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది ,లబ్ధిదారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ లైఫ్ భీమా చెక్కు పంపిణి



**రాయికల్. జూలై 19.( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ మండల కేంద్రంలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన రాసర్ల రాజవ్వ అనే వ్యక్తి గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యం తో మృతిచేందరు. వారు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్సులో సరల్ స్వధన్ ప్లస్ పాలసీని రూ, 5 వేయిల ప్రీమియంతో తీసుకున్నారు. కేవలం రెండు ప్రీమియంలు చెల్లించిన రాజవ్వ మృతిచ్చేందగా అతని కుమారుడు రాసర్ల తిరుపతి కి ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ రూ, ఒక్క లక్ష రూపాయల భీమా చెక్కును శనివారం సీనియర్ టెరీటరీ మేనేజర్ పల్లికొండ రాజేందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ లైఫ్ డివిజనల్ మేనేజర్ మూల అనిల్, అడ్వైసర్స్ స్వప్న, రవి,శ్రీనివాస్ రావు, నరేష్,మహేష్,తిరుపతి మరియు బోర్నపెల్లి మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించిన జువ్వాడి నర్సింగరావు.



**మెట్టుపల్లి :- జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
మెట్పల్లి పట్టణ పూసల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి ఈరోజు ఉదయం 11వ వార్డులో గల పూసల కులస్తుల స్మశాన వాటిక స్థలాన్ని మరియు రాకపోకలకు గల ఇబ్బందులను స్వయంగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు పరిశీలించి మున్సిపల్ కమిషనర్ మరియు డి ఈ లను ఆదేశించి తగు చర్యలు తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించి నారు ఇట్టి కార్యక్రమంలో 11 వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం 70 మంది పూసల సంఘం సభ్యులు మరియు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు , నియోజకవర్గ ఇన్చార్జ్ తో పాటు మాజీ ఎంపీటీసీ సుంకేట ఆనంద్ మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కుస్తాపూర్ సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభారతి స్కూల్ అధ్వర్యంలో తెలంగాణ బోనాలు

### అకట్టుకున్న విధ్యర్దుల సౌకృతిక విన్యసాలు -భోనలతో ర్యాలి,మహలక్ష్మి అమ్మవారికి సమర్పణ







**మెట్టుపల్లి:-జులై 19 (రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ సంస్కృతిలో భాగమైన తెలంగాణ పండగలలో ఒకటైన బోనాల పండుగను పురస్కరించుకొని జగిత్యాల జిల్లా మెట్ పల్లి పటణం లోని శ్రీభారతి స్కూల్ కర్సపాడేంట్ కంఠం రమేష్, స్కూల్ డైరెక్టర్ కంఠం శివచరణ్, ప్రిన్సిపల్ ఇందురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అంగరంగ వైభవంగా తెలంగాణ బోనాల పండుగ జరిగింది. ఈసందర్భంగా పాఠశాలను రంగులతో ముస్తాబు చేశారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు భక్తిశ్రద్ధలతో బోనాలను వండి ఊరేగింపుగా స్థానిక మహలక్ష్మి ఆలయం వద్ద అమ్మవారికి బోనాలను, నైవేద్యాలను, మొక్కులను సమర్పించారు.
కోలాటాలు, పోతరాజు వేషాలు, పులి వేషాలు, వారి అద్భుతమైన విన్యాసాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కర్సపాడేంట్ రమేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర బోనాల పండుగను తమ పాఠశాలలో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని, దీని ద్వారా విద్యార్థులకు తెలంగాణ కళలు, సంస్కృతి సామాజిక సంబంధాలు, నాయకత్వ లక్షణాలు, బృంద చర్చలు, మొదల అంశాలపైన ప్రత్యక్ష అనుభవం కలుగుతుందని, ఇవి విద్యార్థి మూర్తిమత్వం అభివృద్ధి చెందడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కంఠం భారతి,మెట్ పల్లి మాజీ సర్పంచ్ పుదరి నర్సగౌడ్,పుప్పాల హేమ, ఉపాధ్యాయులు స్వప్న, రవింధర్,రాము,శేఖర్, అరుణ,లత,ప్రసాద్ తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 21న సిరికొండ మండలం బంద్ కు తుడుం దెబ్బ పిలుపు

**సిరికొండ 19 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** నేడు సిరికొండ మండలం కేంద్రంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కన్జర్వేషన్ కారిడార్ పేరిట తీసుకువచ్చిన జివో నెం. 49ను. వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూఈనెల 21, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బంద్ ను విజయవంతం చేయలని ప్రజలకు, ప్రజాస్వామిక వాదులకు, చిరు వ్యాపారులకు, వాణిజ్య వర్తక వ్యాపారులకు, ప్రైవేట్ స్కూల్స్, కాలేజీ యాజమాన్యలకు,ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ విజ్ఞప్తి. ఈరోజు సిరికొండ మండలం లో సమావేశమయ్యారు.
తుడుం దెబ్బ అధ్యక్షుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిరికొండ మండలం బంద్ ను విజయవంతం చేయాలని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు 1.తుడుం దెబ్బ అధ్యక్షుడు కొం రం యాదవ్ రావు. 2. తొడసం అమృత రావు. రిమ్మ రాయ్ సెంటర్ సర్మేడి 3. పెందూర్ అనీల్ కుమార్ మాజి సర్పంచ్ రిమ్మ
4. కొట్నక్ పండు కొమరం భీమ్ మండల అధ్యక్షులు
5. పెందూర్ భగవంతు రావు మాజి సర్పంచ్ లచాంపూర్ %ఎ




%6. లచ్చు %ఝఎ% పోచంపల్లి సర్పంచ్ మాజి
7. మహదు 8. పెందూరు మహేందర్ విద్యార్థి సంఘం అధ్యక్షుడు పాల్గొన్నారు

## కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ లో 2025- 26 కౌన్సిల్ ఎన్నికలు

### ప్రజాస్వామ్యం, ఓటు హక్కు ప్రాధాన్యత పై నాటకం

### ఓటింగ్ లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు -ఎంపికైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్

**వికారాబాద్ జిల్లా జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)**
చిన్ననాటి నుండే విద్యార్థులు ప్రజాస్వామ్యం పై నాయకత్వ లక్షణాల పై అవగాహన కలిగి ఉండేందుకు పట్టణంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో 2025 - 26 గాను కౌన్సిల్ ఎన్నికలు నిర్వహించారు. శనివారం తాండూరు పట్టణం పోట్లీ మహారాజ్ దేవాలయంలోని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లో 2025-26వ విద్యాసంవత్సరానికి గాను పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం ప్రజాస్వామ్యం ప్రకారం ఓటింగ్ నిర్వహించారు. రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ను ఏ విధంగా ఉపయోగిస్తారో ఆ విధంగా స్కూల్ ప్రిన్సిపల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్ పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఇందు కోసం
పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎంపిక పదో తరగతి నుంచి అమ్మాయిలు, అబ్బాయిలు పోటీలో నిలబడ్డారు. వీరిని ఎన్నుకునేందుకు పాఠశాలకు చెందిన 4వ తరగతి నుంచి 10వ



తరగతి చదువుతున్న విద్యార్థులకు ఓటు హక్కు కల్పించి, నమూనా ప్రకారం బ్యాలెట్ బాక్సులను ఏర్పాటు చేసి, ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో ఆ విధంగా విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.
ముందుగా ప్రిన్సిపల్ ప్రశాంత్, డైరెక్టర్ సతీష్ లు , ఉపాధ్యాయులు ఓటు వేయగా, విద్యార్థులు క్యూ పద్ధతిలో బారులు తీరి ఓటు వేశారు.
ఈ క్రమంలో పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థులు రాజ్యాంగంలో ఓటు విలువ, ఓటు వేసే విధానం, ప్రజాస్వామ్యం, నాయకుని లక్షణం పై నాటక రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు.
ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రశాంత్ మాట్లాడుతూ






విద్యార్థుల్లో చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ ఎన్నికలు విద్యార్థులకు భవిష్యత్తులో సమాజం అభివృద్ధికి ఏ విధంగా తోడ్పడాలో కూడా తెలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో బిజెపి పోటీ చేయాలి

**ప్రధాన పోటీ కాంగ్రెస్తోనే , బిఆర్ఎస్ నీ నమ్మడం లేదు**

**రైతాంగానికి అధిక నిధులు కేంద్రానివే**

**ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ మాట్లాడినా అన్నీ అబద్ధాలే**

**కాలేశ్వరం మీద ఎంక్వైరీ చేసి ఒక్క కేసు నమోదు చేయలేదు**

**స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి**

**బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి**

**వికారాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల విజయవంతం**





**తాండూరు జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)**
రానున్న స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీజెపి, కాంగ్రెస్ మధ్యనే పోటీ ఉంటుందని, బీఆర్ఎస్ ను ఎవరు నమ్మడం లేదని, ప్రతి వార్డు నుంచి అన్ని స్థానాలకు బిజెపి పార్టీ అభ్యర్థులుపోటీ చేయాలని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల వికారాబాద్ జిల్లా ఎలక్షన్ కన్వీనర్ తాళ్లపల్లి బాలేశ్వర గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, జిల్లా ప్రభారి శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ క్రమంలో జిల్లాలోని తాండూరు, పరిగి, వికారాబాద్, కొడంగల్ లోని అన్ని మండలాల, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా పనిచేయాలో దిశా నిర్దేశం చేశారు. ఇందులో భాగంగా ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ వార్డు మెంబర్ నుండి జెడ్పిటిసి స్థానం వరకు అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు పోటీ చేయాలని అన్నారు. ప్రజలకు బిజెపి పార్టీ మీద నమ్మకం ఉందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ బిజెపి పార్టీల మధ్యనే పోటీ ఉందని, బీఆర్ఎస్ పార్టీని ఎవరు నమ్మడం లేదని అన్నారు. దళిత బంధు, బీసీ బందు, ఉచిత హామీలంటూ బిజెపి పార్టీ ఇంతవరకు మభ్య పెట్టలేదని, భవిష్యత్తులో మభ్యపెట్టబోదని అన్నారు. అందుకే ప్రజలకు బిజెపి పై అపార నమ్మకం ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పోటీ చేయాలని సూచించారు. ఎంపీ ఎన్నికల్లో ఇదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై గుండు సున్నా, గాడిద గుడ్డు అని ప్రచారం చేశారని అన్నారు. కానీ ప్రజలు మోడీ పేరు మీద తనను ఎంపీ గా గెలిపించి సత్తా చాటారని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్రం నిధులతోనే పాలన కొనసాగుతుందని అన్నారు. ముఖ్యంగా రైతాంగం కోసం మోడీ అనేక నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. ఏ రాష్ట్రానికి ఇవ్వని యూరియా తెలంగాణ రాష్ట్రానికి అధికంగా కేంద్రం ఇస్తుందని అన్నారు. అంతేకాక జిల్లాలో కూడా కేంద్రం నిధులతోనే అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన దిశ మీటింగ్ లో వికారాబాద్ జిల్లాలోని మున్సిపాలిటీ గ్రామపంచాయతీలలో ప్రజలు కట్టిన పన్నులు కేంద్రం ఇస్తున్న నిధుల ద్వారా అభివృద్ధి కొనసాగుతుందని అధికారులే చెప్పారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీరో నిధులను అందిస్తుందని ఎద్దేవా చేశారు. అందుకే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి వార్డు ను కార్యకర్తలు ఎంపిక చేసుకొని వారి సమస్యలను తీర్చి ఓట్లు అడిగే క్రమంలో బిజెపి పార్టీని క్రింది స్థాయి నుంచి తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. అలాగే సోషల్ మీడియాలో బిజెపి పార్టీ కార్యకర్తలు చురుకుగా ఉండి, దూకుడు పెంచాలని, బీఆర్ఎస్, కాంగ్రెస్ చేస్తున్న అవినీతిని ఎండగట్టాలని అన్నారు. అలాగే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అన్ని అబద్ధాలు వాగ్దానాలు చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని ఇస్తామని చెప్పటం పై పెదవి విరిచారు. 42 శాతం రిజర్వేషన్లలో ఇతర మతాలను చేర్చడం సరికాదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడ మాట్లాడినా అన్ని అబద్ధాలే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వం సహకారం చేయడం లేదని ముఖ్యమంత్రి చెప్పడం విడ్డూరకరంగా ఉందని అన్నారు. కాళేశ్వరం మీద ఎంక్వయిరీ చేసి ఏ ఒక్క లీడర్ పైన కూడా కేసు నమోదు కూడా చేయలేదని అన్నారు. రాష్ట్రంలో ఎంపీ సీట్లు 17 లో బిజెపి 8 స్థానాలను కైవసం చేసుకోవడం గర్వకారణం అన్నారు. కేంద్రం ఈ రాష్ట్రానికి రూ 1.50 వేల కోట్ల నిధులను కేటాయిస్తుందని అన్నారు. అందుకే బిజెపి పార్టీ కార్యకర్తలు బిజెపి గెలుపుకు కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఏ అభివృద్ధి చేసిందో చేయలేదో ప్రజల దగ్గరికి వెళ్లి నిలదీయాలని పిలుపునిచ్చారు. ఈసారి ప్రజలు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. అన్ని మండల ప్రతి గ్రామాలలో బూత్ కమిటీలు వేసి బిజెపి పార్టీ గెలుపుకు నాంది పలకాలని అన్నారు. రాబోయే ఎన్నికలలో విశ్రాంతి లేకుండా పని చేయాలని ప్రతి గ్రామంలో మన కార్యకర్తలు వార్డు మెంబర్ నుంచి జడ్పిటిసి వరకు అన్ని పోటీలలో నిలబడాలని అన్నారు. అలాగే పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ బిజెపి జిల్లా అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు..యు .రమేష్ కుమార్,కోటగిరి శివరాజ్ ,పూనమ్ చంద్ లాహొటి, మాధవరెడ్డి ,ఎన్నె ఈశ్వారప్ప,మిట్ట పరమేష్ రెడ్డి ,వడ్ల నందు, పెద్దింటి నవీన్ కుమార్ , కెపి రాజు,గాజుల శాంతు ,బలి శివకుమార్ ,కృష్ణా ముదిరాజ్ జిల్లా ప్రదాన కార్యదర్శి , బీజేపీ సీనియర్ నాయకులు పటేల్ విజయ్ కుమార్ , భద్రశ్వర్,.పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేష్, మరియు సుదర్శన్ గౌడ్,సాయిరెడ్డి, నరేందర్ రెడ్డి ,బొప్పి శ్రీహరి మరియు వికారాబాద్, కొడంగల్, పరిగి, నియోజకవర్గంలోని పట్టణ మండల అధ్యక్షులు కార్యదర్శులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించించన మాజీ ఎమ్మెల్యే రాథోడ్. బాపురావు



**ఆదిలాబాద్ జిల్లా జూలై 19 రిపబ్లిక్ న్యూస్**
సిరికొండ మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన షేక్. సమాద్ సేట్ కుటుంబ సభ్యులను,బోథ్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే రాథోడ్. బాపురావు పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ తన ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిరికొండ మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమరం.కోటేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పుర్కు. జంగు బాపు, జాదవ్. ప్రకాష్, మండల అధ్యక్షులు షేక్ ఇమామ్, ఎక్స్ ఎంపీటీసీ బగునురే. మాధవ్ పటేల్,ప్రధాన కార్యదర్శి బొడ్డు. నవీన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రంజాన్,చౌహాన్. కిషన్ పటేల్, రషీద్, కంచం. లక్ష్మణ్, జింక. మల్లేష్, బొడ్డు. దత్తు, అశోక్, ఫరూక్, ఆఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

## హియరింగ్ ఎయిడ్ కిట్ అందజేసిన ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



**బోథ్ 19 జూలై ( ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** బోత్ మండల కేంద్రం కనుగుట్ట గ్రామానికి చెందిన నవ్వ రిషిక కి హియరింగ్ ఎయిడ్ కిట్ కావాలి అని గత కొన్ని రోజుల క్రితం అశ్విన్ రెడ్డి అన్న దృష్టికి తీసుకెళ్లగా అన్న గారు బాలిక ఆరోగ్య పరిస్థితి ని అడిగి యోగ క్షేమాలు తెలుసుకొని స్పందించి తప్పకుండ ఇప్పిస్తానని ఆరోజు హామీ ఇచ్చి నేడు 3,45000 రూపాయలు విలువైన హియరింగ్ ఎయిడ్ కిట్ ని నవ్వ రిషికకు అందచేశారు. అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తు లో రిషిక ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించాలని రిషికకు తాను అండగా ఉంటానని తెలియచేసారు. రిషిక తండ్రి రాజు మాట్లాడుతూ నా కూతురికి హియరింగ్ ఎయిడ్ వచ్చేలా కృషి చేసినందుకు అశ్విన్ అన్న గారికి తమ్ముడు అనీష్ కి ధన్యవాదములు తెలియచేస్తూ అశ్విన్ రెడ్డి అన్న గారిని శాలువాతో సన్మానించారులి . ఈ కార్యక్రమం లో బోథ్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గుడాల.అనీష్, ప్రవీణ్, మద్దెల.మహేష్, రామ్ లక్ష్మణ్ గౌడ్, భాశెట్టి శివ,సాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పరామర్శ



**రాయికల్. జూలై 19.( రిపబ్లిక్ న్యూస్)**
రాయికల్ పట్టణంలో మాజీ ఎంపీటీసీ సింగని రమేష్ గారి మనుమడు అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించగా వారి కుటుంబ సభ్యులనుమాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గారు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్ ,బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు గోపి రాజరెడ్డి,సీనియర్ నాయకులు బాపురపు నర్సయ్య,రాకేష్ నాయక్ ,మహమ్మద్ షకీర్, మున్ను,రమేష్,రాజరెడ్డి,దివాకర్ రెడ్డి,సాయి,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు

## GO No 49 ను రద్దు చెయ్యాలన్న సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్



**ఆదిలాబాద్ జిల్లా రిపబ్లిక్ న్యూస్ జూలై 19**ఇచ్చోడ మండల కేంద్రంలోని దుబార్ పెట్ గ్రామానికి చెందినది ఆదివాసి సకల కళా డైరెక్టర్ కాత్లే శ్రీధర్ జియో నెంబర్ 49 ను రద్దు చేయాలని అన్నారు.....ఈ సందర్భంగా ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ మాట్లాడుతూ..... ఆదివాసీల ఉనికి అస్థిత్వం మనుగడను దెబ్బతీసే టైగర్ జోన్ ఆసిఫాబాద్ జిల్లాకు విస్తరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన %GO% నెం.49ను రద్దు చేయాలని కోరుతూ.... ఈ నెల 21 సోమవారం రోజున ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలలో బందును పాటించాలని అమాయకులైన ఆదివాసులకు వారి అభివృద్ధికి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహాయపడాలీ కానీ ఇలాంటి కొత్త కొత్త జీవులను తీసుకువచ్చి ఆదివాసుల మనుగడలను దెబ్బతీస్తే ఊరుకునేదే లేదని దానికోసమే ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పకడ్బందీ గా బంద్ నిర్వహించాలని పేర్కొన్నారు..... కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసి కళాకారుడు కాత్లే శ్రీధర్ సీనియర్ కళాకారులు పెందుర్ భగవంతు రావు చాహకటి రమేష్ తదితరులు పాల్గొన్నారు...

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు




**మెట్టుపల్లి:- జులై 19(రిపబ్లిక్ న్యూస్)** మెట్ పల్లి మండలం వెంపేట గ్రామానికి చెందిన వ్యక్తి పట్కూరి రాజారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం మెట్పల్లి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ రాణవేణి సత్యనారాయణ న అనారోగ్య సమస్యతో బాధపడుతుండగా వారిని కూడా పరామర్శించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఇట్టి పరామర్శలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి పారశాల లో ఘనంగా బోనాల జాతర







**ఆదిలాబాద్ జిల్లా జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం లోని స్థానిక ప్రగతి పాఠశాల లో శనివారం రోజున బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ సురకంటి వనమాల ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల ఆవరణంలో రంగ వల్లులు, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ఉపాధ్యాయినీలు, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బోనం కుండలను పసుపు కుంకుమ, వేపాకులతో అలంకరించుకొని బోనాలు ఎత్తుకొని బోనాల పాటలు, నృత్యాలతో పాఠశాల ఆవరణం చూపరులకు కనువిందు చేశాయి. ప్రిన్సిపాల్ కె ప్రవీణ్ మాట్లాడుతూ... విద్యార్థులలో ఆధ్యాత్మికత పెంపొందించుటకు బోనాల పండుగ ఎంతగానో ఉపయోగపడుతుందని అని అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, వైస్ ప్రిన్సిపాల్ మంజుల, నిజాముద్దీన్, రాధా. కావేరి.సునీత. నందిని.రమ్య. సృజన. ఆసన.స్వాతి.కావేరి. సంజన. లక్ష్మి.లాస్య. సవిత. పీ.ఇ.టి అల్లం సాయికిరణ్ రెడ్డి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్పల్లి మండల పరిసరాల్లో భారీగా ఇసుక డంపులు...

### తక్షణమే స్పందించిన తాహ సిల్దార్ నిత.




**మెట్ పల్లి:- జులై 19 (రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండలం ఆత్మ నగర్, జగ్గసాగర్,రామాలచ్చక్క పేట గ్రామాల పరిసరాలలో ఎస్సారెస్పీ వరద కాలువ వెంబడి సుమారు కొన్ని వేల టన్నుల ఇసుక డంపులు దర్శనమిస్తున్నాయన్న మీడియా సమాచారంతో తక్షణమే స్పందించిన ఎమ్మార్వో ఆత్మ నగర్ 150 ట్రిప్పులు, జగ్గసాగర్ మనీపూరి గేట్ వద్ద 70 ట్రిప్పులు, రామాలచ్చక్కపేట వద్ద 50 ట్రిప్పులు మొత్తం సుమారు 250 ట్రిప్పుల ఇసుకను సీజ్ చేశారు. ఈ విషయమై ఎమ్మార్వోను వివరణ కోరగా ఎమ్మార్వో నీత మాట్లాడుతూ.... మెట్ పల్లి మండలంలో జగ్గ సాగర్, రామలచ్చక్క పేట,ఆత్మ నగర్ గ్రామాల పరిసరాల వెంబడి ఇసుక డంపులు ఉన్నాయని వచ్చిన సమాచారానికి ఆర్ ఐ తో పాటు ఇతర అధికారులను అక్కడకు పంపి వాటిని పరిశీలించి సీజ్ చేస్తామని తెలిపిన తక్షణమే అధికారులను పంపి ఇసుక డంపులను సీజ్ చేశారు.పై అధికారుల సమాచారం మేరకు అక్రమార్కులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇకపై ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొని అక్రమార్కులపై పోలీస్ కేసులు నమోదు చేసి భారీగా జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.

# నారాయణఖేడ్ మున్సిపాలిటీలో వేతనాలు అమలు చేయాలి

### మున్సిపల్ డ్రైవర్స్ వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు జీతాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఎమ్మార్వో గారికి వినతి పత్రం

### సిఐటియు నారాయణఖే డివిజన్ కార్యదర్శి రమేష్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్**




సిఐటియు నారాయణఖే డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో వాటర్ మెన్ లు డ్రైవర్స్ మరియు ఆపరేటర్లు పనిచేస్తు గత కొన్ని సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల వలన కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది. జీవో 60,63 ప్రకారం డ్రైవర్స్, వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు, ఇతర మున్సిపాలిటీలో ఇస్తున్న వేతనాలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో అమలు చేయాలని అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ జనాభాను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులపై పని భారం దించాలని అన్నారు అలాగే సబ్బులు సరుపులు బెల్లం లాంటి కాస్మోటిక్ కూడా డ్రైవర్లకు వాటర్ మెన్ కార్మికులకు ఇవ్వాలని అన్నారు కార్మికులు జీతాలు పెంచమని వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు చేస్తుంటే అధికారులు టార్గెట్ చేస్తున్నారని ఇలాంటి చర్యలకు అధికారులు పాల్పడరాదని ఆయన అన్నారు ఇప్పటికైనా ఇతర మున్సిపాలిటీలో అమలైతున్న వేతనాలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో అమలు చేయాలని లేని ఏడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.సిఐటియు మున్సిపాల్ యూనియన్ నాయకులు రవి నాగయ్య కుమార్ నారాయణ ఆదాం ప్రవీణ్ అంబయ్య దిలీప్ సంఘయ్య తుక్కరాం తదితరులున్నారు

# హత్య నిందితులను కఠినంగా శిక్షించాలి





**జగిత్యాల జిల్లా , ప్రతినిధి, జూలై 19 ( రిపబ్లిక్ న్యూస్ )** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని కోటిలింగాల రోడ్ పాత వైన్స్ వెనుక ఈనెల 17న కిషన్ రావు పేట గ్రామానికి చెందిన సల్లూరి మల్లేష్ ను అగ్రకుల అమ్మాయిని ప్రేమ పేరుతో వేధిస్తున్నాడనే నెపంతో అతి కిరాతకంగా కత్తులతో పొడిచి హత్య చేసిన అదే గ్రామానికి చెందిన యువతి తండ్రి నైనాల మల్లారెడ్డి, అతడి తమ్ముడు నైనాల రాజిరెడ్డి, కొత్తపేట గ్రామానికి చెందిన హరీష్ లను కఠినంగా శిక్షించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో జగిత్యాల డి.ఎస్.పి రఘు చందర్ ను కలిసి రాష్ట్ర కుల నిర్మూలన సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర అభినవ్, నేతకాని సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి గొల్ల రాజమల్లు, నేతకాని సంఘం రాష్ట్ర నాయకులు జాడి బాల్ రెడ్డి, నేతకాని సంఘం నాయకులు గోగు దేవేందర్, తాళ్లపల్లి సత్యనారాయణ, చెరుక కేశవ్, బండారి శివశంకర్, అంబారిపేట నేతకాని సంఘం గ్రామ అధ్యక్షుడు మోతే సత్యం, ఉపాధ్యక్షుడు దర్శనాల నరేష్, మోతే భూమేష్, మోతె సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశంలో పాల్గొన్నా నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్**




నారాయణఖేడ్ నియోజకవర్గంనారాయణఖేడ్ పట్టణంలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు నారాయణఖేడ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ముఖ్య సమావేశం లో పాల్గొన్నా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్టం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడనికి యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రాధన పాత్ర పోషించిరని వారు అన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా యూత్ కాంగ్రెస్ నాయకులు వారి సత్తాను చాటలని వారు అన్నారు కాంగ్రెస్ పార్టీ మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గ్రామలలోని ప్రజలకు తెలియజేయాలనీ యూత్ కాంగ్రెస్ నాయకులకు దిశనిర్దేశం చేసారు ?కాంగ్రెస్ పార్టీ కోసం కష్టం పడ్డ నాయకులకు యూత్ కాంగ్రెస్ నాయకులకు స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి సరైన న్యాయం చేస్తామని ఎమ్మెల్యే అన్నారుఈ కార్యక్రమం లో రాష్ట్ర యాత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు నాగార్జున,జిల్లా యాత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ గౌడ్,నారాయణఖేడ్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధ రెడ్డి మరియు తదితర మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నామకరణ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మున్సిపాలిటీకి చెందిన ఆకాశం సెట్ గారి కుమారులు కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ గారి సోదరులు దుర్గేష్ గారి కుమారుని నామకరణ మహెూత్సవ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, నాయకులు సంతోష్ కురుమ, జ్ఞానేశ్వర్ కురుమ, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోనికి భారీ చేరికలు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్**



ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎల్లారెడ్డి మండలం లింగారెడ్డి పేట్ (11%ష్ట్ర% వార్డ్), లింగంపేట మండలం లింగంపేట టౌన్ %డ% కన్నాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ %డ% బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, మహిళలు, యువత ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. స్థానిక ఎన్నికల ముందు పార్టీలో చేరడం, ఎల్లారెడ్డి నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు.. వివిధ పార్టీల నుండి వచ్చిన నాయకులకు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే గారు వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి స్వాగతించారు.

# సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జులై 19 (రిపబ్లిక్ న్యూస్)**



జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ కేశినేని శివనాద్ (చిన్ని), కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు పాల్గొని ముందుగా గ్రామంలోని 2 కోట్ల.81 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు డ్రైన్లు ను రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించా రు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకత్వం లోని కూటమిప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుంద న్నారు, ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత కు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటం తో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గం
నిజాంపేట్ మండలం నాగాధర్ గ్రామానికి చెందిన పాశం శాలిని గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 24,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్లు గోపాల్ రెడ్డి, బసవరాజ్, రాములు, నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, నర్సింలు సార్,తదితరులు ఉన్నారు.

# శంకరంపేట్(ఆ) మండలంలో CMRF చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంశంకరంపేట్ (ఆ) మండలం లోని టెంకటి గ్రామానికి చెందిన జింక లక్ష్మి గారికి 18500 రూపాయలు శివాయ పల్లి గ్రామానికి చెందిన కుక్కల పుణ్యవతి గారికి 18000 రూపాయలు మూసాపేట గ్రామానికి చెందిన కుర్మా కిష్టమ్మ గారికి 11500 రూపాయలు జూకల్ గ్రామానికి చెందిన బాగ్లీ యాసీనా బీ గారికి 28500 రూపాయలు %CMRF% చెక్కులు అందించి తదనంతరం కార్యకర్తలతో ముచ్చటించిన మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రమేష్, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, సీనియర్ నాయకులు సుభాష్, మాజీ కోఆప్షన్ యదుల్ల, మాజీ సర్పంచులు శంకర్ గౌడ్, నర్సింలు సెట్, రవీందర్, విట్టల్ గౌడ్, కుమ్మరి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ యాకూబ్ సొసైటీ వైస్ చైర్మన్ అంజయ్య, సోషల్ మీడియా రమేష్, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉప్పరి సాయిలు, అమర్, విట్టల్ నాయక్, రాములు, లక్ష్మయ్య, సారా అశోక్, రాజు, చాంద్ పాషా, నజీర్, అశోక్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ పట్టణ కేంద్రంలోని లక్ష్మి నరసింహా స్వామి కళ్యాణ మండపంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై20రిపబ్లిక్ న్యూస్**
ఏర్పాటు చేసిన బాన్సువాడ, నసురుల్లాబాద్, బీర్కూర్ మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి
ఈకార్యక్రమంలో బీర్కూర్ మార్కెట్ కమిటీ అధ్యక్షులు శ్రీమతి దుర్గం శ్యామల శ్రీనివాస్, నాయకులు జంగం గంగాధర్, అంజిరెడ్డి, రుక్మిష్ణా రెడ్డి, ఎజాస్, నార్ల రవీందర్, నార్ల సురేష్, బాబా, యండి. దావూద్ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తే కఠిన చర్యలు

**- నోటీసులు జారీ చేయండి**

**- అప్పటికి స్పందించకపోతే నిర్మాణాలు విధించండి**

**- మండల ప్రత్యేక అధికారి, డీఏపీ వెంకటేశ్వర్లు**






**మహానంది, జూలై 19, (రిపబ్లిక్ న్యూస్):** వైన్ షాపుల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలు కాలువల్లో వేస్తే జరిమానాలు విధిస్తామని, పేపర్ గ్లాసులు వాడాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న పంట కాలువలో చెత్తాచెదారం పేరుకుపోవడంపై శనివారం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా తిమ్మాపురం గ్రామంలో పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయం పక్కన ఉన్న పంట కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారంపై తిమ్మాపురం వైన్ షాపు నిర్వాహకులను పిలిచి హెచ్చరికలు జారీ చేశారు. గ్రామంలో పారిశుద్ధ్య పనుల నిర్వహణ మెరుగు పరచాలని పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

**జిల్లాలో యూరియా కొరత లేదు:**
నంద్యాల జిల్లాలో యూరియా కొరత లేదని జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లాలో 3 వేల మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉండగా, త్వరలో మరో 2500 మెట్రిక్ టన్నులు రానున్నాయని పేర్కొన్నారు. రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలన్నారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అవసరమైన వారికి అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు
.

## మహానందిలో 50 రోజులకు రూ. 48.61 లక్షల ఆదాయం

**- 9గ్రాముల 90 మిల్లీ గ్రాముల బంగారం - 470 గ్రాముల వెండి**





**మహానంది, జూలై 19,(రిపబ్లిక్ న్యూస్):**మహానందిలో హుండీ కానుకల లెక్కింపు ద్వారా రూ. రూ. 48,61, 653 ఆదాయం లభించినట్లు ఈవో నల్లకాలువ శ్రీనివాసరెడ్డి తెలిపారు. మహానంది దేవస్థానంలోని అభిషేక మండపంలో శనివారం శ్రీ కామేశ్వరి దేవి, శ్రీ మహానందీశ్వర, శ్రీ కోదండ రామాలయం, శ్రీ వినాయక నంది ఆలయాల్లోని హుండీలతో పాటు అన్నప్రసాదం, గో సంరక్షణ హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈఓ మాట్లాడుతూ ఆలయాల లోని హుండీ కానుకల ద్వారా రూ. 48, 04, 588 రాగా అన్నప్రసాదం హుండీల ద్వారా రూ. 32, 782, గో సంరక్షణ ద్వారా రూ. 24, 283 ఆదాయం వచ్చింది అని తెలిపారు. భక్తులు సమర్పించిన నగదు కానుకలతో పాటు 9గ్రాముల 90 మిల్లీ గ్రాముల బంగారు, 470 గ్రాముల వెండి వచ్చిందని వివరించారు. హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమంలో జిల్లా ఎండోమెంట్ ఆఫీసర్ మోహన్, ఇన్స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి, ఏఈఓ ఎరమల మధు, ఆలయ సూపరింటెండెంట్లు అంబటి శశిధర్ రెడ్డి, పి.సుబ్బారెడ్డి, ఉప ప్రధాన అర్చకులు జనార్దన్ శర్మ, ముఖ్య అర్చకులు రాఘవ శర్మ, ఆలయ అర్చకులు, స్వచ్ఛంద సేవకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో తారాస్థాయికి కక్షసాధింపు రాజకీయాలు

**ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ పై అనంత వెంకటరామిరెడ్డి**



**అనంతపురం,అర్బన్, జూలై 19 (రిపబ్లిక్ న్యూస్)**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు రాజకీయాలు తారాస్థాయికి చేరాయని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మద్యం అక్రమ కేసులో ఎంపీ మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయడంపై ఆయన స్పందించారు. ఉద్యోగులను బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి స్టేట్‌మెంట్లు తీసుకుని అక్రమ కేసులో మిథున్‌రెడ్డిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. చంద్రబాబు రాజకీయ జీవితం అంతా కుట్రలతో సాగుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తుండడంతోనే వైసీపీలోని కీలక నాయకులపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేస్తున్నారని మండిపడ్డారు. 2014%-%19లో చంద్రబాబు, ఆయన ప్రభుత్వంలోని మంత్రులు, సన్నిహితులపై దాదాపు 13 అవినీతి కేసులు ఉన్నాయని, ఇందులో మద్యం కుంభకోణం కేసు కూడా కీలకమైందన్నారు. ఈ కేసులను నిర్వీర్యం చేసేందుకు నేడు ముఖ్యమంత్రి పదవిని అడ్డం పెట్టుకుంటున్నారని విమర్శించారు. 2014%-%19 మధ్య లిక్కర్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయారని, అలాంటి చంద్రబాబు ఇప్పుడు అధికారంలోకి రాగానే వైసీపీ ప్రభుత్వంలో కీలకంగా పనిచేసిన వారిపై కక్షసాధింపుతో ఎదురు కేసులు పెట్టిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో ఒక్క బెల్ట్ షాపు లేదని, ప్రభుత్వమే పారదర్శకంగా మద్యం దుకాణాలు నిర్వహించిందన్నారు. కానీ నేడు ఏ గ్రామంలో చూసినా బెల్ట్ షాపులు దర్శనమిస్తున్నాయని, ప్రజాప్రతినిధులు మద్యం మాఫియా చేస్తున్నారని విమర్శించారు. ఎంపీ మిథున్‌రెడ్డి వైఎస్ జగన్‌కు సన్నిహితంగా ఉంటారని, అందుకే ఆయన్ను అరెస్ట్ చేశారన్నారు. చంద్రబాబు చర్యలకు తప్పకుండా భవిష్యత్‌లో మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. సిట్ కట్టుకథలతో అల్లుతున్న మద్యం అక్రమ కేసు న్యాయస్థానాల్లో నిలబడదని తెలిపారు.

# కుల్లాయి స్వామి ఆలయ కమిటీ సభ్యులకు, అధికారులకు ఘన సన్మాన కార్యక్రమం

**ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**











**అనంతపురం, శింగనమల, జులై 19 (రిపబ్లిక్ న్యూస్ ) :** నార్పల మండలంలోని గూగుడు గ్రామంలో కొల్లాయి స్వామి, ఆంజనేయ స్వామి వారిని శనివారం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ దర్శించుకున్నారు. అనంతరం శనివారం గూగూడు ఉత్సవాలలో పాల్గొని సేవలందించినటువంటి ఆలయ కమిటీ సభ్యులు, అధికారులకు తన సొంత ఖర్చులతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామస్తులతో కలిసి ఆలయ కమిటీ సభ్యులు, అధికారులతో ప్రత్యేక శ్రద్ధ వహించి బ్రహ్మోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల రాష్ట్రాల నుంచి వచ్చిన వేలమంది భక్తులకు స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడంతో ఎంపీ అంబిక ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి ఆలయ కమిటీ సభ్యులను, గ్రామస్తులను, సంబంధిత అధికారులను శాఖల వారీగా అభినందించి ఉత్సవాలను అన్ని రోజులు ఘనంగా నిర్వహించారని, ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిని పేరు పేరునా ఆత్మీయంగా పలకరించి ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మతసామరస్యానికి ప్రతీక అయిన ఉత్సవాలను నిర్వహించిన సిబ్బంది, సభ్యులు ప్రతి సంవత్సరం ఈ విధంగానేనిర్వహించాలని, గ్రామస్తులు అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ తెలియజేశారు. గ్రామాభివృద్ధికి తన వంతు అన్ని విధాలుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఆలం వెంకట నర్సా నాయుడు, వాల్మీకి డైరెక్టర్, డి ఆర్ సి మెంబర్, ప్రభుత్వ మెడికల్ సభ్యులు, ప్రభుత్వ అధికారులు, ఆలయ సిబ్బంది, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేము చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుంది

**కనీసం మీరు చెప్పుకోవడానికి రాప్తాడు నియోజకవర్గంలో ఏం చేశారు**

**వైసీపీకి ఎమ్మెల్యే పరిటాల సునీత సూటి ప్రశ్న -రూరల్ మండలంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం**





**అనంతపురం, రాప్తాడు, జులై 19 (రిపబ్లిక్ న్యూస్ )** మేము అధికారంలోకి వచ్చాక తొలి ఏడాదిలో చేసిన అభివృద్ధి ఏ గ్రామంలో చూసినా కనిపిస్తుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి, బీ.సీ. కాలనీలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ పరిశీలకురాలు ఆదోని కృష్ణమ్మ గారితో కలసి ఆమె పాల్గొన్నారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు, ఆదోని కృష్ణమ్మకు అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధికి గురించి వివరించారు. ఏ ఇంట్లో ఎంత మందికి సంక్షేమ పథకాలు వస్తున్నాయి.. అందకపోతే కారణాలేంటి వంటి అంశాలను తెలుసుకుంటూ వారు ముందుకు సాగారు. సంక్షేమ పథకాల అమలుపై అన్ని చోట్ల మంచి స్పందన కనిపించింది. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని స్పష్టం చేశారు. స్థానికంగా కాలనీలో వాటర్ ట్యాంక్ వేస్టేజ్ మీరు రోడ్లమీదకుచేరి ఇబ్బంది పడుతున్నామని చెప్పారు. వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు ఏడాది కాలంలో ఒక్క చిన్నంపల్లి గ్రామంలో 2.60లక్షలతో రెండు గోకులం షెడ్లు, 4.49లక్షలతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందజేసినట్టు చెప్పారు. 202మందికి కోటి 13లక్షలతో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, 174మందికి 22లక్షలు తల్లికి వందనం అందజేసినట్టు చెప్పారు. సుమారు రెండు కోట్ల రూపాయలు రుణాలు, సబ్సిడీతో వేరుసెనగ, ఉచితంగా కందులు అందజేశామన్నారు. అనంతపురం రూరల్ మండలంలో 14కోట్లతో రోడ్ల నిర్మాణాలు, కస్తురిబా పాటశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఆర్ట్స్ %డ% క్రాఫ్ట్ గదుల నిర్మాణం, 64మందికి 64లక్షల రూపాయల సీఎం సహాయనిధి, మహిళా సంఘాలకు 65.26 కోట్ల రుణాలు అందించినట్టు చెప్పారు. నియోజకవర్గంలో మేము చేసిన అభివృద్ధి ప్రతి గ్రామంలోనూ కనిపిస్తుందని... గత ఐదేళ్లలో వైసిపి నాయకులు చెప్పుకోవడానికైనా ఏమైనా చేశారా అంటూ నిలదీశారు. రానున్న నాలుగేళ్లలో పరిశ్రమలు తీసుకొచ్చి రూరల్ మండల ప్రజలకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత**










**శ్రీ సత్య సాయి, నల్లమాడ, జులై 19 (రిపబ్లిక్ న్యూస్ )** పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం భాగంగా ఇంటింటికి వెళ్లి సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పై ప్రజలను అడిగి తెలుసు కున్నారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంని తెలిపారు.ముఖ్యంగా తల్లికి వందనం, పింఛన్లపై ప్రజలు సంతోషంగా ఉన్నారు.మా పెద్ద కొడుకులా చంద్రబాబు ఆదుకుంటున్నారని వృద్ధులంటున్నారన్నారు.ఏ రాష్ట్రంలో ఇవ్వని విదంగా వృద్ధులకు 4,000 వేల పెన్షన్ అందచేస్తున్నామని,వికలాంగులకు 3000 పెన్షన్ ని 6000 అందిస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే అందజేస్తున్నామన్నారు.. దీపం 2 పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత సిలిండర్లు అందచేస్తున్నమని, తల్లికి వందనం కింద సుమారు పదివేల కోట్ల రూపాయలు విద్యార్థుల తల్లిదండ్రులు ఖాతాలో జమ చేశామన్నారు. ఉచిత ఇసుక అందజేశామని అదే విధంగా అన్న క్యాంటీన్ ఏర్పాటుచేసి నిరుపేదల పొట్ట నింపుతున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు లక్షకు పైగా మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ అందిస్తున్న మన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గోకులం షెడ్లు నిర్మాణం పూర్తి చేశామని అదేవిధంగా ఎన్నో సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న బీటీ రోడ్లు సిసి రోడ్లు కూడా పూర్తి చేశామన్నారు.ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలో రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి ఒక్కొక్కరికి 20 వేల రూపాయలు వేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..